# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10, ఫిబ్రవరి 2026 16 పేజీలు





## మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎంసీసి)ని కఠినంగా అమలు చేయాలి

ఎంసీసీ, కంట్రోల్ రూమ్ ఎం సి ఎం సి కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్

2వ పేజీలో...





# పంపకాలు.. షురూ..!

### ముగిసిన ప్రచార పర్వం - నిఘా అధికారుల కాళ్ళు కప్పి డబ్బు, మద్యం, చీరాల పంపిణీలు

**జమ్మికుంట, హుజురాబాద్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలు ఏవి వచ్చిన కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ల ఆదేశానుసారం అత్యంత పకడ్బందీగా జరగాల్సిన ఎన్నికలు చివరి క్షణంలో డబ్బు, మద్యంతో పాటు బహుమతుల పంపిణీతోనే పోలింగ్ ప్రారంభానికి 48 గంటలలోపే ఆయా రాజకీయా పార్టీల భవితవ్యలు తలక్రిందులు అవుతున్నాయి.

పూర్తి వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో గత 15 రోజులుగా మైకులు, డీజే సౌండ్ సిస్టమ్‌లు, మైకుల శబ్దలతో హోరెత్తిచిన ప్రచార పార్వం సోమవారం సాయంత్రం 5 గంటలకు పరిశమత్తం అయింది. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన రాజకీయ పార్టీల మెనుఫ్యాస్టర్‌లు, అభివృద్ధి హామీలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ సభలు, ర్యాలీలు ఇవన్ని ఒక ఎత్తుగా మారితే ప్రచార పర్వం ముగిసిన తర్వాత ఓటింగ్‌కు 48 గంటల ముందు ఆయా రాజకీయా పార్టీల అభ్యర్థులు గత 15 రోజులుగా చెప్పిన మాటాలకు, ఈ 48 గంటల్లో చేస్తున్న చేతాలకు ఎక్కడ

2 లో..



2 లో..

# కార్పొరేషన్ కాంగ్రెస్ దే

### అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం

### మంత్రి పొన్నం మాస్ వార్నింగ్

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో కరీంనగర్ కార్పొరేషన్ అవినీతికి దూరంగా, అభివృద్దే లక్ష్యంగా సాగేందుకు కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి, గెలిపించాలని రాష్ట రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో జరిగిన అభివృద్ధి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగిందన్నారు.



# గెలుపు గుమ్మం వద్ద 'పతంగి రవి'

### 52 డివిజన్‌లో కింగ్‌మేకర్‌గా అవతరిస్తున్న సేవా రాజకీయ నేత గడ్డం రవీందర్

గోదావరిఖని, ప్రభాతవార్త

52వ డివిజన్ రాజకీయాల్లో ఈసారి సాంప్రదాయ పార్టీ లెక్కలే తలకిందులయ్యేలా పరిస్థితులు మారుతున్నాయి. సేవా రాజకీయానికి

2 లో..



# కేంద్ర సహాయ మంత్రిపై ఫిర్యాదు

కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ,ఎంఐఎం పార్టీ నాయకులకు మధ్య 100 కోట్ల రూపాయల ఒప్పందము కుదిరిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వాక్యలపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుడా

2 లో..

# పంపకాల.. షురూ..!

## మొదటి పేజీ తరువాయి..

పొంతన లేకుండా పోతున్నది. రెండు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల పరిశీలకులు, ప్రత్యేక అబ్జర్వర్‌లు, పోలీస్ యంత్రాంగం, ఎక్సైజ్ శాఖ యంత్రాంగం, ప్రత్యేక ఎన్నికల నిర్వహణ సిబ్బంది ఎన్ని చెక్ పోస్టులు పెట్టిన, ఎంత హడవుడి సృష్టించిన జరగవల్సిన ప్రలోభ కార్యక్రమాలు చేప కింద నీరు లాగా సోమవారం రాత్రి 7 గంటల నుండే షూరయ్యాయి. ఆయా మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పోటీ దారులు ఎదుటి పార్టీ వారు ఎంత ఇస్తున్నారు..? దాన్ని కంటే ఎక్కువ డబ్బు ఇచ్చేందుకు ప్రత్యర్థులు సిద్ధం అవుతుండగా మారి కొన్ని చోట్ల మద్యం పంపిణీలో ఎదుటి పార్టీ వారు ఏ బ్రాండు మద్యం పంచుతున్నారో తెలుసుకుని, అంతకు మించి మరింత కాస్ట్లీ మద్యన్ని కౌటర్లు, ఆఫ్ బాటిల్లు,

ఫుల్ బాటిల్లు పంపిణీ చేస్తుండగా మారికొన్ని చోట్ల ఆయా పార్టీల అభ్యర్థులు చీరాలు, గృహా ఉపకరణలు ఓటర్లకు వేల సంఖ్యలో బహుమతులుగా ముట చెప్తున్నారు. ఇలాంటి ప్రలోభలకు గురి చేయడం వలన ఆయా వార్డులలో ఉత్సహవంతులు, ప్రజలకు సేవ చేయలకున్న సంకల్పం కల వాళ్ళ, నీస్వర్థపరులు, విద్యావంతులు ఎదుటివారితో పోటీ పడలేక, డబ్బు, మద్యం పంపిణీ చేయలేక రేపు జరుగనున్న ఓటింగ్‌లో ఇలాంటి అభ్యర్థుల భవితవ్యలు తలక్రిందులు కానున్నాయి. దీంతో సమానంగా ఆయా రాజకీయా పార్టీల బలబలాలు తలక్రిందులు అయిపోయే ప్రమాదం పోంచి ఉంది.

ఇన్ని రకాలుగా రాజకీయ పార్టీల నాయకులు ఓట్ల కోసం కోటి దండలు పెట్టి ఒక్కొక్క వార్డుల్లో 25లక్షల నుండి జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలోని కొన్ని వార్డులలో 40 లక్షల నుండి 50 లక్షల వరకు ఎక్కడ ఖర్చుకు వెనుకడకుండా ఓటర్లను ప్రలోభలకు గురిచేస్తున్నారు. వార్డులలో ఇంత తతగం జరుగుతున్న ఈ అక్రమలను అరికట్టవల్సిన యాంత్రంగం ఎక్కడ ఉన్నారో..? ఎప్పుడో వస్తారో..? వేచి చూడాల్సిందే.

# కార్పొరేషన్ కాంగ్రెస్‌దే

## మొదటి పేజీ తరువాయి..

### అభివృద్ధి మా లక్ష్యం:

బిఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ మానేరు రివర్ ఫ్రంట్ ,కుంగిపోయిన తీగల వంతెన ,స్మార్ట్ సిటీ మెయిన్ రోడ్డులకే పరిమితం అయ్యిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల్లో అవినీతి జరిగిందని చెప్పినా చర్యలు తీసుకోవడంలో కేంద్ర సహాయ మంత్రి విఫలమయ్యారని ఆరోపించారు. అవినీతిమయం అయిందన్న మాజీ మేయర్ నే పార్టీలో చేర్చుకున్నారని ఎద్దేవ చేశారు.కార్పొరేటర్లు అవినీతి చేసి జైలుకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తూ పేద ప్రజలకు గూడు కల్పించిందన్నారు. గత ప్రభుత్వం చెప్పులు అరిగేలా తిరిగిన ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామనీ తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో మాత్రమే తినడానికి యోగ్యంగా ఉండే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.

### మంత్రి మాస్ వార్నింగ్

ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా కాబోయే కరీంనగర్ కాంగ్రెస్ మేయర్ పాలన ఉంటుందని స్పష్టం చేశారు.అభివృద్ధి ప్రధాన రోడ్లకు మాత్రమే పరిమితం కాకుండా వికేంద్రీకరణ చేసి అన్ని గల్లీలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అవినీతి మాజీ మేయర్ ను చేర్చుకొని ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారని ప్రశ్నించారు. తీగల వంతెన నిర్మాణంలో అవినీతి జరిగిందని,బ్రిడ్జిపై నడిచే పరిస్థితి లేదని విమర్శించారు. కరీంనగర్ అవినీతికి అడ్డగా మారిందన్నారు. భూములు కబ్జా పెట్టారనీ,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతిని కంట్రోల్ చేసామని తెలిపారు. గత పాలకుల హయంలో చేసిన అవినీతిపై విచారణ జరిపించి, భూకబ్జాదారులు,అవినీతి పరులను అరెస్ట్ చేసి జైల్లో పెట్టామన్నారు. భూకబ్జాలు,అవినీతిపై నిరంతరం విచారణ జరుగుతుందనీ వెల్లడించారు.ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులం విచారణ పై సమీక్షిస్తామని, తొందరలోనే అవినీతి పరుల అంతం చూస్తామని వార్నింగ్ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# గెలుపు గుమ్మం వద్ద 'పతంగి రవి'

## మొదటి పేజీ తరువాయి..

కొత్త అర్థం చెబుతూ గడ్డం రవీందర్ అలియాస్ పతంగి రవి ప్రజల్లోకి దూసుకెళ్తున్నాడు. మాటలకే పరిమితం కాకుండా, స్పష్టమైన హామీలతో ఓటర్లను ఆకట్టుకుంటూ గెలుపు ముంగిట నిలిచిన నాయకుడిగా ప్రచారంలో హాట్ టాపిక్‌గా మారాడు.

### ఓటర్ల నాడిని పట్టిన హామీలు

ఈ ఎన్నికల్లో పతంగి రవి ప్రకటించిన హామీలు కేవలం రాజకీయ స్టంట్లు కాదు.. డివిజన్‌లోని ప్రతి వర్గాన్ని టార్గెట్ చేసిన వ్యూహాత్మక అడుగులు.1. నిరుపేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లికి రూ.51,000 ఆర్థిక సహాయం2. మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు రూ.21,000 విద్యా సహాయం3. వృద్ధులకు నెలకు రూ.500 పెన్షన్4. 52 డివిజన్ భద్రతకు సీసీ కెమెరాల ప్రణాళి5. గణేష్ మండపాలకు 3 ఫీట్ల నుంచి 15 ఫీట్ల విగ్రహాలు ఉచితంగా (5 ఏళ్లు)6. దుర్గామాత మండపాలకు ఉచితంగా దుర్గాదేవి విగ్రహాలుఈ హామీలతో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, భక్త సమాజం – అన్నీ వర్గాల ఓట్లను ఒకేసారి ఆకర్షించే వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది.

### ప్రధాన పార్టీల లెక్కలు తారుమారు

ఇప్పటివరకు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉంటుందన్న అంచనాలకు భిన్నంగా, ఈసారి పతంగి రవి ఎంట్రీతో సమీకరణాలు మారుతున్నాయి.డివిజన్‌లోని కాలనీలు, బస్తీలు, గణేష్ మండపాలు, యువత గుంపుల్లో"ఈసారి కొత్త నాయకత్వానికి ఛాన్స్ ఇవ్వాలన్న" చర్చ జోరుగా నడుస్తోంది. రాజకీయ వర్గాల్లో అయితే"52వ డివిజన్‌లో ఈసారి పతంగి రవి కింగ్‌మేకర్ కాదు.. గెలిచే గుర్రం" అన్న మాటలు వినిపిస్తున్నాయి.భక్తి కార్డుతో మండపాల మధ్య సన్నిహిత సంబంధాలు పెంచుకుంటూ,భద్రత పేరుతో సీసీ కెమెరాల ప్రతిపాదనతో మహిళలు, వృద్ధుల్లో నమ్మకం పెంచుతూ,విద్యా సహాయంతో యువతకు భవిష్యత్ ఆశ చూపిస్తూ –మూడు కోణాల్లో ఓటర్ మనసును టార్గెట్ చేయడమే పతంగి రవి వ్యూహం.ఇది కేవలం ఎన్నికల స్ట్రాటజీ కాదు.. సేవా రాజకీయాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి ప్రతిబింబంగా ఎదిగిన ప్రత్యామ్నాయ నాయకత్వంగా విశ్లేషకులు చెబుతున్నారు.గెలుపు ముంగిటేనా? లేక రాజకీయ షాక్ ఇవ్వబోతున్నాడా?ఇప్పటికే డివిజన్ అంతటా ప్రచారంలో దూసుకుపోతున్న పతంగి రవిపై ప్రధాన పార్టీలకు చెందిన నేతలు కూడా లోలోపల టెన్షన్‌లో ఉన్నారన్నది బహిరంగ రహస్యమే.హామీల వర్షంతో పాటు ప్రజలతో నేరుగా మమేకమవుతున్న తీరు..

# కేంద్ర సహాయ మంత్రిపై ఫిర్యాదు

## మొదటి పేజీ తరువాయి..



చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వంద కోట్ల ఒప్పందము విషయములో విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు. ఆధారాలు చూపించకుండా నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకునేది లేక మతాల మధ్య చిచ్చు పెట్టడం బండి సంజయ్ కి కొత్త కాదని విమర్శించారు. 100 కోట్ల ఒప్పందము విషయంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులైన కాంగ్రెస్ లేదా ఎంఐఎం లేదా బిజెపి నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. నిరాధారమైన ఆరోపణలుగా విచారణలో తేలితే, ఆరోపణలు చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్,నాయకులు పాల్గొన్నారు..

# మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎంసీసి)ని కఠినంగా అమలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ), ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎం సి సి కంట్రోల్ రూమ్ మరియు ఫిర్యాదు కేంద్రాన్ని ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు.రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని మరియు ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షి కంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎం సి సి)ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్‌టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను పరిశీలించారు. వాటి పనితీరు మరియు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇదేవిధంగా ఎన్నికలు పూర్తయ్యేవరకు తమ ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎం సి సి, కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ సభ్యులు 24!!7 కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించారు.ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఏవో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా

## మున్సిపల్ కోటపై హస్తం జెండా ఎగరడం ఖాయం

## విజయరమణ రావు నాయకత్వంలో అభివృద్ధి సునామీ

## ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'యుద్ధభేరి'

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణం కాంగ్రెస్ ప్రభంజనంతో ఊగిపోయింది. సోమవారం జెండా చౌరస్తా సాక్షిగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల 'యుద్ధభేరి' సభకు జనం కట్టలు తెంచుకుని రావడంతో పట్టణ వీధులన్నీ హస్తం మయమయ్యాయి. శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యర్థులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అభివృద్ధి అంటే మాటలు కాదని.. చేసి చూపడమే కాంగ్రెస్ నైజమని నిరూపించామన్నారు. పెద్దపల్లి తలరాతను మార్చే ఐటీ పార్క్, ఆటో నగర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని, నిరుపేదల సొంతింటి కల తీర్చేందుకు గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇందిరమ్మ కాలనీలు నిర్మించబోతున్నామని ప్రకటించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చి తీరిన ఏకైక ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. 'ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి అభివృద్ధికి నిరంతరం తపిస్తున్నారు. 36 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతాం' అని మంత్రి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, తన నియోజకవర్గ ప్రజల క్షేమమే తనకు ముఖ్యం అన్నారు. ఇప్పటికే సుమారు రూ. 114 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేశామని, మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించే బాధ్యత ప్రజలు తీసుకుంటే, పట్టణాన్ని కోట్లాది రూపాయల నిధులతో సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.
ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ గెలుపుతోనే అవినీతి రహిత, పారదర్శక పాలన సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కౌన్సిలర్ అభ్యర్థులు, భారీ సంఖ్యలో మహిళలు మరియు ప్రజలు పాల్గొని కాంగ్రెస్‌కు తమ మద్దతును చాటారు.

# అవినీతికి తావులేకుండా మున్సిపల్‌లో పాలన చేస్తాం

**-ప్రతి వార్డులో సిటిజన్ కమిటీని ఏర్పాటు చేస్తాం**

**-మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమ వారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎన్నికలు బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం ప్రతి వార్డుకు నలుగురితో కూడిన సిటిజన్ కమిటీలను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటింటికి పథకాల అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం,మౌలిక సదుపాయాల విస్తరణ,పారదర్శక పాలనతో పాటు సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు. ప్రజల విశ్వాసం, ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి,మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేశారు.



మంథని మున్సిపాలిటీ పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్మ వద్దన్నారు. పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు కోసం రావడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, మేము ఇచ్చినటువంటి గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లే గాని,200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు,అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు. ఇప్పటికే మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, మంథని పట్టణం రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 13 మంది కౌన్సిలర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో కొనసాగుతున్న 'సింహం' హోరు

**కొలిపాక చిరంజీవి ప్రచారానికి భారీ స్పందన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పెద్దపల్లి 17వ వార్డులో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. సోమవారం వార్డులోని పలు వీధుల్లో ఏఐఎఫ్‌బి అభ్యర్థి కొలిపాక చిరంజీవి నిర్వహించిన ముమ్మర ప్రచారానికి ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది. మాజీ కౌన్సిలర్ గా మొదటి నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ, సామాన్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తిగా గుర్తింపు పొందిన చిరంజీవికి ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. కేవలం ఓట్ల కోసం వచ్చే నాయకుల మాదిరిగా కాకుండా, నిరంతరం వార్డు సమస్యలపై గొంతెత్తే చిరంజీవి వంటి నిబద్ధత గల నాయకుడు తమకు అవసరమని వార్డు ప్రజలు ముక్తకంఠంతో చాటిచెబుతున్నారు. ఈరోజు ప్రచారంలో ఆయన గడపగడపకూ తిరుగుతూ తనకు కేటాయించిన ఖిసింహంఖి గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభ్యర్థించారు.ప్రచార పర్వంలో చిరంజీవి మాట్లాడుతూ.. 17వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న రోడ్లు,



డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అవినీతికి తావులేకుండా, సామాన్యులకు ప్రభుత్వ ఫలాలు నేరుగా అందేలా ఒక సేవకుడిలా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. చిరంజీవి వస్తున్నారన్న సమాచారంతో మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు మద్దతు ప్రకటించడం గమనార్హం. 17వ వార్డును జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలనే పట్టుదలతో ఉన్న చిరంజీవికి పెరుగుతున్న ప్రజాదరణ చూస్తుంటే, ఈసారి వార్డులో మార్పు తథ్యమని, ఖిసింహం గుర్తు విజయకేతనం ఎగురవేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పెద్దపల్లి ప్రగతి 'సింహం' గుర్తుతోనే సాధ్యం

**కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలకు కాలం చెల్లింది**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా ప్రజలను నిలువునా వంచిస్తోందని 15వ డివిజన్ ఏఐఎఫ్‌బి (సింహం గుర్తు) వార్డు కౌన్సెలర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలో సింహం గుర్తు అభ్యర్థులతో కలిసి ఆయన ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, రైతుబంధు కింద 15 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తోందని ఘాటుగా నిలదీశారు.పట్టణ అభివృద్ధి కోసం తనకున్న స్పష్టమైన విజన్‌ను వివరిస్తూ, తాను గెలిచిన వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు 75 గజాల స్థలంతో పాటు 6 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని కొలిపాక శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. సంక్షేమ పథకాల్లో భాగంగా ఆడపిల్ల పుడితే 10 వేల రూపాయలు, అబ్బాయి పుడితే 5 వేల రూపాయలు అందజేయడమే కాకుండా, ప్రతి ఇంటికి రైస్ కుక్కర్లు పంపిణీ చేస్తామని ప్రకటించారు. పట్టణంలోని ప్రతి కాలనీలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయిస్తానని స్పష్టం చేశారు. పెద్దపల్లి పట్టణ ప్రగతి కోసం ఏఐఎఫ్‌బి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న 17వ వార్డు అభ్యర్థి కొలిపాక చిరంజీవి, 18వ వార్డు అభ్యర్థి కొలిపాక సంపత్, 20వ వార్డు అభ్యర్థి గణపతి నిర్మలలను సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది.ఈ సంవత్సరం భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి కి చెల్లించిన మొత్తం ఆదాయం 54,160/ ముడుపులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పొట్టాల మల్లేశం,ఉపాధ్యక్షులు దేవసాని శంకరయ్య,వజ్ర రెడ్డి,కోశాధికారి బెజ్జంకి రమేష్,ప్రధాన కార్యదర్శి వెంకటరమణ,బండి రాజయ్య, మేర శ్రీనివాస్,బండి స్వామి, గుమ్మడి రాజిరెడ్డి,నగునూరి సురేష్,నారాయణ, మల్లయ్య మల్లెత్తుల కనకయ్య,పాటకుల నరసయ్య,తుమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**216 మంది ఓటు హక్కు వినియోగం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత మూడు రోజుల నుండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం సాయంత్రం 5.00 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వివరాలు వెల్లడిస్తూ, మున్సిపాలిటీలోని 36 వార్డులకు గాను మొత్తం 216 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో 122 మంది పురుషులు, 94 మంది మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఈ నెల 13022026 రోజున ఓట్ల లెక్కింపు కేంద్రమైన మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో లెక్కిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి, మున్సిపల్ అకౌంటెంట్ నాగవేణి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**467 మంది వినియోగం**

గోదావరిఖని ,ప్రభాతవార్త: ఎన్నికల విధులు నిర్వర్తించాల్సి ఉన్న పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్‌టీపీసీ ఎంప్లాయి డెవలప్మెంట్ సెంటర్‌లో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.విధుల్లో నిమగ్నమై ఉండటంతో పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించలేని పోలీస్ సిబ్బందికి ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో పోలీసులు వినియోగించుకున్నారు.సోమవారం వరకు పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యం ఉపయోగించుకున్న ఉద్యోగుల సంఖ్య 467కు చేరినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించామని పేర్కొన్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరుకు బ్రేక్

**జిల్లాలో 48 గంటల నిశ్శబ్ద కాలం షురూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగుతున్న వేళ, పోలింగ్ కు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఎన్నికల నిబంధనల మేరకు సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రచార పర్వానికి తెరపడింది. ఫిబ్రవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అంటే సరిగ్గా 48 గంటల పాటు జిల్లావ్యాప్తంగా 'సైలెన్స్ పీరియడ' అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారికంగా ప్రకటించారు. ఈ ఆదేశాలు జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలతో పాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తక్షణమే అమల్లోకి వచ్చాయి. ఈ నిశ్శబ్ద కాలంలో నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. అభ్యర్థులు కానీ, రాజకీయ నాయకులు కానీ ఎలాంటి బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించకూడదని, అలాగే ఓటర్లను ఆకర్షించేలా సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇవ్వడం లేదా బల్క్ మెసేజ్‌లు పంపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రచారం కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు తక్షణమే జిల్లాను వీడి వెళ్లాలని, కేవలం స్థానిక ఓటర్లు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు.

## వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

### ప్రజల శ్రేయస్సు కోసమే పోటీలో ఉన్న

### 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డమీది పవన్

కోరుట్ల, ప్రభాతవార్త :



వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజల శ్రేయస్సు కోసమే పోటీలో ఉన్నానని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డమీద పవన్ అన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సారథ్యంలో 12వ వార్డులో గడపగడపను తిరుగుతూ ప్రచారం చేపట్టారు. సోమవారం వార్డు మహిళలతో పెద్ద ఎత్తున త్రిశక్తి మాత అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. తాను గతంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్గా పనిచేసిన అనుభవం ఉందని ఆ అనుభవంతోనే 12వ వార్డు అభివృద్ధికై శక్తి వంచన లేకుండా పని చేపడతానన్నారు. వార్డులో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు, కుల యువజన సంఘాల అభివృద్ధికి నిధుల కేటాయింపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.

## చిలువేరి లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి



కోరుట్ల, ప్రభాతవార్త :

నవయువ అభ్యుదయ సమాజ స్థాపనకై 10వ అభ్యర్థిగా మొదటిసారిగా జనసేన పార్టీ నుంచి పోటీ చేస్తున్న చిలువేరి లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వార్డులో ఇంటింటా తిరుగుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కోరుట్ల పట్టణంలో మొదటిసారిగా జనసేన పార్టీ నుంచి తాను బరిలో నిలిచానన్నారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో 10వ వార్డు ప్రజల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేసి ముందుకు సాగుతానన్నారు. గత 15 సంవత్సరాల నుంచి వార్డు లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండా అస్తవ్యస్తంగా తయారైందని, తనను గెలిపిస్తే గెలిచిన సంవత్సరం లోపు వార్డులోని ప్రతి రోడ్డు డ్రైనేజీలను సరిచేసి ప్రజల అవస్థలను తీరుస్తానన్నారు. ఈనెల 11వ తారీఖున నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## తొంబర్రావు పేటలో మహిళ ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని తొంబర్రావుపేట గ్రామానికి చెందిన మహిళ ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం సంగ రాజు గత ఏడు నెలల నుంచి గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది, సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన చిన్న రాజు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త చిన్న భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి కొడుకు రమేష్, కూతురు ధరణి లు వున్నారు.

## అందె రమేష్ గెలుపే లక్ష్యంగా ఓట్లు వేయాలి

### కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల పోరులో 11వ వార్డు అభ్యర్థి అందె రమేష్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు.. బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న రమేష్ విజయమే లక్ష్యంగా శనివారం ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా వార్డులోని ప్రతీ గల్లీలో ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మహిళల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు తెలంగాణ రాష్ట్రంలో అమల్లో ఉన్నాయన్నారు. 11వ వార్డు అభ్యర్థి అందె రమేష్ కు ఒక్క అవకాశంకల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ తాను వార్డు ప్రజల ప్రతి సమస్యలో కుటుంబ సభ్యునిగా వ్యవహరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ప్రజల పొందుతానని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మరో మారు అవకాశం ఇవ్వండి

### వార్డును మరింత అభివృద్ధి చేస్తా

### అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### కోరుట్ల 32వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జిందం లక్ష్మీనారాయణ

కోరుట్ల, ప్రభాతవార్త :



మరో మారు అవకాశం ఇవ్వండి.. వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కోరుట్ల 32వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జిందం లక్ష్మీనారాయణ అన్నారు. 32 వార్డులో ప్రతి ఇల్లు ఇల్లు తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 32వ వార్డులో కుల, యువజన, మహిళల మద్దతుతో వార్డులోని ఓటర్ల ఇంటింటికీ వెళ్లి తాను చేయనున్న అభివృద్ధిపై వివరించారు. వార్డులో అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు మురికి కాల్వల ఏర్పాటుకు కృషి చేస్తానని, కాంగ్రెస్ పరిపాలనలో మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వార్డు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు సహకారంతో వార్డును అన్నిరంగాల అభివృద్ధి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## యోగాసన పోటీలో నవజ్యోతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ వేదికగా ఈనెల 7న నిర్వహించిన సీఎం కప్ నియోజకవర్గ స్థాయి యోగాసన పోటీల్లో నవజ్యోతి హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి సత్తా చాటారు. ఈ పోటీల్లో హై స్కూల్ కు చెందిన ఎస్. హారిక, సి హెచ్.పరిణీత గోల్డ్ మెడల్స్ ను, ఏ. హన్విక, ఎస్. సహర్షిత సిల్వర్ మెడల్స్ ను సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, మండల విద్యాధికారి జి. నరేషం లు స్వయంగా మెడల్స్ అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి లో కూడా మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు ప్రోత్సాహక సందేశం ఇచ్చారు. నవజ్యోతి హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత సుకుమారన్, అధ్యాపక బృందం విజేత విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.




## ఆశీర్వదించి గెలిపించండి

### 6వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా..

### బిఆర్ఎస్ అభ్యర్థి కాసిరెడ్డి రాధా మోహన్ రెడ్డి

కోరుట్ల, ప్రభాతవార్త:



ఆశీర్వదించి గెలిపిస్తే 6వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ అభ్యర్థి కాసిరెడ్డి రాధా మోహన్ రెడ్డి అన్నారు. రాధా మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక అవకాశం ఇస్తే ప్రజలందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. 6వార్డ్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు అడుగడు గనా బ్రహ్మ రథం పట్టారు. ప్రజల మద్దతు చూస్తుంటే రాధ గెలుపు ఖాయమని అనిపిస్తుంది. ఆయన ప్రచారశైలి ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. వార్డులో ఎక్కువమంది సన్నిహితులు ఉండటంతో మద్దతు అనుభవంగా పెరిగింది. దీంతో గెలుపు పై ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డ్ అభివృద్ధికి తన సొంత మేనిఫెస్టో పెట్టుకున్నాడు. ప్రతి వీధిలో డ్రైనేజీ, సిసి రోడ్లు వేయిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఒకసారి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన మునిసిపల్ ఎన్నికల ప్రచారాలు

### మూగబోయిన మైకులు వ్యూహాలతో అభ్యర్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు మేరకు సోమవారం సాయంత్రం 5గంటల వరకు మునిసిపల్ ఎన్నికల ప్రచారాలు ముగిసిపోవడంతో మైకులన్నీ మూగబోయాయి. గత ఐదు రోజుల నుంచి పట్టణంలో ఎక్కడా చూసిన మైక్ మోతలు, ర్యాలీలతో కోలాహలంగా ప్రచారాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి ఎంఐఎం, జనసేనల తో పాటు పలు పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. ఐదు రోజులపాటు బహిరంగంగా ప్రచారాలు నిర్వహించుకున్న అభ్యర్థులు సోమవారం సాయంత్రం నుంచి ఎన్నికల తేదీ వరకు అత్యంత గోప్యంగా అభ్యర్థులను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలో మద్యం ఏరులై పారింది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు మందు విచ్చలవిడిగా పంచుతూ తమకు ఓట్లు వేయాలని అభ్యర్థించుకున్నట్లు సమాచారం.? మద్యం, డబ్బుకు లొంగకుండా భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకుంటూ అవినీతిపరులైన అభ్యర్థులను కాకుండా నిజాయితీపరులైన, వార్డు ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలని మేధావులు సూచిస్తున్నారు.



# అందుబాటులో ఉండి వార్డును అన్ని రంగాలు అభివృద్ధి చేస్తా

**-చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి**

**-26వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గొల్లపల్లి మాధవిలత డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బలపరిచిన 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి మాధవిలత చంద్రశేఖర్ గౌడ్ సోమవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాజా గౌడ్ సుశీల ట్రస్ట్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ . వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అందజేస్తానని పేర్కొన్నారు. వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ రోడ్లు విద్యుత్ దీపాలు తదితర సమస్యలు నా దృష్టికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, కేవలం ప్రజలకు సేవ చేయాలనే భావనతోనే ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు ఈ ఎన్నికల్లో తనను ఆదరించి చేయి గుర్తు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వార్డులో సేవకుడిగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-ఆపిల్ గుర్తుకే మన ఓటు వేయండి**

**-9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వారణాసి మల్లవ్వ తిరుమలయ్య**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సమరంలో 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న వారణాసి మల్లవ్వ తిరుమలయ్య తన ప్రచారంతో వార్డులో సంచలనం సృష్టిస్తున్నారు. సోమవారం నాడు ఆమె వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, తన ఎన్నికల గుర్తు అయిన ఖిఆపిల్ఖి గుర్తును పరిచయం చేస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డులోని మురుగు కాలువలు, వీధి దీపాలు మరియు తాగునీటి వంటి సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. తాను వార్డు ప్రజల మధ్యే ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిస్తే ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మల్లవ్వ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు మంగళ హారతులు పట్టి, తిలకం



దిద్ది ఘన స్వాగతం పలికారు. "సామాన్యుల కష్టాలు తెలిసిన వ్యక్తిని, మన ఆడబిడ్డను గెలిపించుకుంటాం" అని మహిళలు ఈ సందర్భంగా తమ మద్దతు ప్రకటించారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తానని హామీ ఇచ్చారు అలాగే వార్డులో మంచినీటి సమస్య రోడ్లు విద్యుత్ దీపాలు తడి పొడి చెత్త సమస్యలను 24 గంటల పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ప్రచారంలో మల్లవ్వ తిరుమలయ్య మద్దతుదారులు, వార్డు యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఖిఆపిల్ఖి గుర్తును ఇంటింటికీ తీసుకెళ్తూ, ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేశారు.

# వార్డును అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతా


**-యాపిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించండి**

**-23 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 23వ వార్డు ప్రజలు యాపిల్ గుర్తు కు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీ గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని జగిత్యాల మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఆమె ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు వార్డులో సౌజన్య రెడ్డి ప్రచారం చేస్తుండగా స్వాగతం పలికి అత్యధిక మెజార్టీ గెలిపిస్తామని వార్డు ప్రజలు హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో నే అభివృద్ధి సాధ్యమని వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, ప్రజలు తనను గెలిపిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు కేటాయించిన ఆపిల్ గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆమె అభ్యర్థించారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని పేర్కొన్నారు. వార్డు లో డ్రైనేజీ సమస్య మంచినీటి సమస్య, రోడ్ల సమస్యలు విద్యుత్ దీపాలు పేరుకుపోయిన చెత్త తదితర సమస్యలు ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే 24 గంటలలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే సందర్భంగా
# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



జగిత్యాల వార్త

# వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-గెలిపిస్తే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తా**

**-8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:





జగిత్యాల మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సందడి నెలకొంది. 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్ సోమవారం వార్డులో విస్తృత స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని, పెండింగ్‌లో ఉన్న సి.సి. రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తానని వెల్లడించారు. సామాన్యుడికి అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ఓటర్లకు భరోసా ఇచ్చారు. వార్డు లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందజేస్తానని పేర్కొన్నారు, వార్డు లో రోడ్లు డ్రైనే మంచినీటి విద్యుద్దీపాలు తదితర సమస్యలు నా దృష్టికి వచ్చిన 24 గంటలను పరిష్కరిస్తానని వర్డ్ ప్రజలకు హామీ ఇచ్చారుఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి వైపు నడిచే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కైరా అజయ్ గౌడ్ ప్రజలను కోరారు.

# ఎన్నికల సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు,

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ఎన్నికల నిర్వహణపై ఎన్నికల అధికారులతో సమీక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా అధికారులతో, కలెక్టరేట్ ఏవో, ఈ డి ఏం తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను కేటాయించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కొరకు నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించే 5 మున్సిపాలిటీలలో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఏవో, ఈడిఏం పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి వార్డులో నిస్వార్థంగా సేవలు అందిస్తా

### 4వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పందిరి రమేష్

### ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** నాలుగవ వార్డులో అవకాశం ఇవ్వండి నిస్వార్థంగా సేవలు అందిస్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి పందిరి రమేష్ అన్నారు. సోమవారం 4 వార్డ్ లో వివిధ కాలనీలో మహిళలు, వివిధ కుల సంఘాల సభ్యుల మద్దతు పందిరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి వెళ్తూ ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వార్డులోని ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి పందిరి రమేష్ తెలిపారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే కాలనీ అభివృద్ధిపై అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డులో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తానని తెలిపారు. నాలుగవ వార్డు ప్రజలు ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వార్డులో మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు అందేలా కృషి చేస్తానని పందిరి రమేష్ తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు.

---

# విజయపతంలో చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్

### 18వ వార్డు ప్రజలే నాకు బలం బలగం.






**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** మెటుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డు బిజెపి అభ్యర్థి చెట్లపల్లి మీనా సుఖ్నేదర్ గౌడ్ విజపతంలో దూసుకెళ్తున్నారు. 18వ వార్డు ప్రజలే నాకు బలం బలగమని,సేవా దృక్పథం తో మీ ముందుకు వస్తూ ప్రభుత్వం పరంగా మనకు రావాల్సిన వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల, పెన్షన్లులను మంజూరు చేయించి ప్రతి ఇంటికి పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తానని మీనా సుఖ్నేదర్ గౌడ్ హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధి విషయంలో..మురికి కాలువలు,సీసీ రోడ్లు,వీధి దీపాలు, ఇతర సౌకర్యాలు అన్ని కల్పించడానికి నేను మీ ముందుకు వస్తున్నాని, ఎలాంటి అభివృద్ధికైనా అహర్నిశలు కృషి చేస్తూ మన వార్డును మెట్పల్లిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇస్తున్నాని అన్నారు.మీ అమూల్యమైన ఓటును చెట్ల పెల్లి మీనా సుఖేందర్ గౌడ్ కమలం పువ్వు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 18వ వార్డు ప్రజలను ఓటర్ దేవుళ్లను మీనా సుకేందర్ కోరారు.

---




# మెట్ పల్లి మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగురవేస్తాం.!

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచి మున్సిపల్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. సోమవారం 7వ వార్డులో బిజెపి అభ్యర్థి ధర్మపురి స్వరూప వేణుగోపాల తరఫున ప్రచారం నిర్వహించారు. వారితో కలిసి ఇంటిలో ప్రచారం చేసి బిజెపికి మద్దతు తెలిపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో పట్టణంలోని ఏడో వార్డులో డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొమ్మెల శంకర్, పాంపట్టి ఆనంద్, ధర్మపురి వేణుగోపాల్, ఇల్లెందుల శ్రీనివాస్, కొమ్ముల రాజపాల్ రెడ్డి, నూనె క్రాంతి, వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# 8వ వార్డులో సంకు రంజిత ప్రసాద్ విజయం ఖాయం

### బిజెపి వైపే మొగ్గుచూపుతున్న వార్డు ప్రజలు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 8వ వార్డులో బిజెపి అభ్యర్థి సంకు రంజిత ప్రసాద్ విజయం ఖాయం అయినట్లే నని,ఈ వార్డులో ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు.సంకు రంజిత ప్రసాద్ కు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ప్రచారం నిర్వహించారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా,వార్డు సమస్యల పరిష్కారానికి ముందుంటానని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని రంజిత ప్రసాద్ అన్నారు.మచ్చలేని నాయకురాలు రంజిత ప్రసాద్ కు బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని వార్డు ప్రజలు హామీ ఇచ్చారు.

---

# ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా ఉపయోగించు కోవాలి

### ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా పటిష్ట బందోబస్తు.

### డీఎస్పీ రాములు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి,కోరుట్ల పట్టణాల్లో ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా,స్వేచ్ఛగా, ఉపయోగించుకోవాలని మెటుపల్లి డీఎస్పీ రాములు అన్నారు.పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికలు జరిగే పట్టణాల్లో 144సెక్షన్ అమలులో ఉంటుందని,ఎన్నికల నిబంధనల ప్రకారం ర్యాలీలు,సభలు,సామాజిక మాద్యమాల ద్వారా ప్రచారం నిషేదమని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఓటర్లను బెదిరించడం, ఆకర్శించే ప్రయత్నం చేయడం నేరమని,ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ఎన్నికల వేల ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు పట్టణాలలో లాడ్జిలలో ఉంటే ఖాళీ చేయాలని,అలాగే రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించామని పేర్కొన్నారు.ఈసమావేశంలో సీఐ అనిల్ కుమార్, మెటుపల్లి,కోరుట్ల ఎస్ఐ లు కిరణ్ కుమార్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

---

# గెలుపు బాటలో జోగ జగదీశ్వర్

### 26వ వార్డులో దూసుకెళ్తున్న కారు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 26వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జోగ జగదీశ్వర్ గెలుపు బాటలో పయనిస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ల ఆశీర్వాద,మద్దతుతో జోగ జగదీశ్వర్ 26వ వార్డులో బరిలో ఉన్నారు.జగదీశ్వర్ వార్డులో కార్యకర్తలు, వార్డు ప్రజలను కలుపుకొని విశ్రుతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జగదీశ్వర్ 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో, వార్డులో, ప్రజల సమస్యల పరిస్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూన్నారు.26వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు.

---

# కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పై ఫిర్యాదు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ సోమవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై ఫిర్యాదు చేశారు. ఇది రాజకీయ నాయకుల మధ్య ఉన్నత స్థాయి సంస్కారం, నైతికతను చాటిచెప్పే సంఘటన. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు తమ వ్యాఖ్యలలో సంయమనం పాటించాలని, ప్రజాస్వామ్యంలో విమర్శలు, వ్యాఖ్యలు సహజమే కానీ, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్ల రవీందర్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ మద్రిపెల్లి గూడెం సమ్మక్క – సారలమ్మ చైర్మన్ రిక్కల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు కొండ తిరుపతి, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ములుగు జిల్లాలో ఈనెల 11న సెలవు కలెక్టర్ టి.ఎస్ దివాకర్‌న

**ములుగు ప్రభాతవార్త:** ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11న జరిగే పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్. దివాకర సోమవారం రోజు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించారు. ఎన్నికల కోసం వినియోగించే ప్రభుత్వ, విద్యా సంస్థల భవనాలకు 10, 11, 13 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.




## ఆర్థిక అవగాహన పెంపొందించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సంద ర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు అనే పాటించాలని ప్రతిపాదించారని తెలిపారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ),సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ, కేవైసీ సంబంధిత మోసాలు మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో



అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లాస్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎంఎస్ లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు ఈ నెల 10 వ తేదీన మంగళ వారం అలాగే పోలింగ్ రోజున ఈ నెల 11 వ తేదీన బుధవారం సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు



## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట డిపో బస్సు ప్రారంభం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

సిద్దిపేట డిపోకు చెందిన ఆర్ టీ సి బస్సు వయా చిన్న కోడూరు మీదుగా ఇల్లంతకుంటకు సోమవారం అధికారులు ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ సహకారం మరియు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాలతో అధికారులు ప్రారంభించగా,వెంకట్రావుపల్లి,ఇల్లంతకుంట గ్రామస్తులు స్వాగతం పలికారు.డ్రైవర్, కండక్టర్ ను గ్రామస్తులు సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్,సర్పంచ్ లు చల్ల నవీన్ రెడ్డి,మంజుల రమేష్,మామిడి రాజు మరియు ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,వెంకట్రావు పల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందస్తు అప్రమత్తం చేసిన అటవీ శాఖ అధికారి


**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలములో పెద్ద పులి సంచరిస్తుందనే సమాచారముతోమండలములోని ప్రజలను అటవీ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు.రేపాక గ్రామ పంచాయతీకి సోమవారం విచ్చేసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ గ్రామ సర్పంచ్ కాత మల్లేశంను కలిసి వివరించారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయంలో పశువులను ఇంటి వద్దకు తీసుకొని వచ్చేలా రైతులను అప్రమత్తం చేయాలనీ సూచించారు.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## ఫ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" టిజిఎస్ ఆర్టీసి జెఏసి పిలుపు

**ఫిబ్రవరి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఏసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కోకన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఏసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు... ఆర్టీసి కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా ఈరోజు జెఏసి నాయకత్వం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారు. కావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సి.ఎన్.కృష్ణఎన్.ఎం.యు, జె.రాఘవులుఈయు, ఎన్.బాల్ రెడ్డిఈయు, ఎన్.బుద్ద విశాల్‌బికెయు, ఎం.ఎ.మజీద్–ఈయు, డి.రాంచందర్‌బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలో రాణిస్తే మంచి భవిష్యత్తు

**ప్రభాతవార్త సుబేదారి:**

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో సీఎం కప్ 2025 జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు మంచి పేరు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు అర్జున్, పారా ఒలంపిక్ లో కాంస్య పతకం సాధించిన దీప్తిజీవాంజి మన జిల్లా క్రీడాకారులు కావడం గర్వకారణం అన్నారు.హనుమకొండలో అన్ని వసతులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నామని, మంచి కోచ్ లు ఉన్నారని వాటిని క్రీడాకారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# చివరి రోజు ఆకట్టుకున్న ఇనుముల ప్రచారం

## ◆ 7వ వార్డులో జోరుగా ఇంటి ఇంటి ప్రచారం చేసిన విజేత సత్యనారాయణ

మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ఎన్నికల ప్రచారం వార్డు లో హోరెత్తింది. అధికార పార్టీ పోలీసుల ద్వారా ఎంత నిర్బంధం చేసినా ఇనుముల విజేత ప్రచారానికి వార్డు లోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డప్పు చప్పుళ్ళతో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. విజేత సత్యనారాయణ ను గెలిపించుకుంటామని వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. సోమవారం వార్డు లో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డు పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లో జన నీరాజనం పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకున్న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ను పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బంది పెడుతున్నారని వార్డు ప్రజలు అంటున్నారు. ఇనుముల కుటుంబానికి అండగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు ఇనుముల విజేత సత్యనారాయణ కు భరోసా ఇస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషి నగర్ , రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి ్మ దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు



తెలుపుతున్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని రకాల ఒత్తిడి వచ్చినను తామంతా ఇనుముల విజేత సత్యనారాయణ అండగా ఉంటామని అంటున్నారు. ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. సోమవారం 7వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ మాట్లాడుతూ 7వ వార్డు ప్రజలు తనకు ఉండి ముందుకు నడిపిస్తున్నారని తన గెలుపు కోసం భరోసా ఇచ్చారని అన్నారు. తమను పోలీసులు ప్రచారం నిర్వహించ కుండా ఇబ్బందులు పెడుతున్న వార్డు ప్రజలు తమ కుటుంబానికి అండగా ఉన్నారని ఆమె అన్నారు. కాగా ఇనుముల విజేత సత్యనారాయణ ను తమ కుటుంబ సభ్యులుగా భావించి వారికి అండగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు బహిరంగంగా అంటున్నారు. ఈ ప్రచారంలో వార్డు పరిధిలోని అన్ని వర్గాల మహిళలు , యువకులు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ముందడుగు

◆బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

◆జగిత్యాలలో బీజేపీ నేత కొండా లక్ష్మణ్ విస్తృత ప్రచారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల లో బి జె పి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి నాయకులు కొండ లక్ష ్మణ్ పేర్కొన్నారు. కేంద్రంలో కొలువున్న బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలో దేశం ముందుండుగు వేస్తోందని జగిత్యాల బీజేపీ నేత కొండా లక్ష ్మణ్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, యువకులు మహిళలు తోడు రాగా బీజేపీ నేత కొండా లక్ష ్మణ్ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 26, 44, 48 వార్డులలో బీజేపీ అభ్యర్థుల తరఫున కొండా లక్ష ్మణ్ ఇంటింటి ప్రచారం చేపట్టాగా ప్రజల్లో అపూర్వ స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా కొండ లక్ష ్మణ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంఅభివృద్ధి



పథంలో దుసుకుపోతుందన్నారు. మన ధర్మాన్ని మనం రక్షించుకోవాలని అందుకు బీజేపీ ని బలపర్చాలని కోరారు. పట్టణంలోని 50వార్డు లకు గాను 29 వార్డులు మహిళ లకు బీజేపీ టికెట్లు కేటాయించిందని లక్ష ్మణ్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వార్డులలో అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని వార్డులో ఉన్న ప్రతి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు పని చేసే కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరినారు .రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న నిధులు ద్వారానే అని గుర్తు చేశారు. బీజేపీ అభ్యర్థులు కౌన్సిల్ లో ఉండడం వలన అవినీతి ప్రక్షాళన జరుగుతుందని లక్ష ్మణ్ ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అభ్యర్థులు పనిచేస్తారని కొండా లక్ష ్మణ్ తెలిపారు.

## 2వ వార్డులో గెలుపు బాటలో ఆరేపల్లి కుమార్

-ప్రచారంలో దూసుకుపోతున్న కారు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ ఎన్నికలలో 2వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్గా పోటీ చేస్తున్న అరెపల్లి కుమార్ గెలుపు బాటలో ఉన్నారు. ప్రచారం లో ఇతర పార్టీల అభ్యర్థుల కన్నా ముందుండడం తో పాటు ఈ వార్డు టిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ప్రాంతం కావడం కుమార్ కు కలిసి వచ్చిన అంశమైంది. ఈ వార్డు లో నే బి ఆర్ ఎస్ నియోజక వర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ నివాసం ఉండటం ఆయన కు కలసి వచ్చింది. అదేవిధంగా కుమార్ గతం లో కాన్సిలర్ గా పనిచేసిన అనుభవం ఎంతో ఉపయోగకరంగా మారనున్నదని. 2 వ వార్డు లో బిఆర్ ఎస్ సానుభూతి పరులు ఎక్కువగా ఉండటంతో పాటు ఇక్కడ మున్నూరు కాపు సామాజిక వర్గం ఎక్కువగా వీరు బిఆర్ఎస్కు అనుకూలంగా ఉండే అవకాశం కనిపిస్తుంది. సోమవారం ప్రచారం చేసిన కుమార్ కు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



# 18వ వార్డులో మార్పు గాలి

◆సామాన్యుడి గళమై ఉప్పెనలా

కొలిపాక సంపత్ 'సింహం' గర్జన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి 18వ వార్డుపైనే నిలిచింది. దశాబ్ద కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు, పాలకుల ఉదాసీనతతో విసిగిపోయిన జనం ఇప్పుడు ఒక కొత్త నాయకత్వం వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో ఏఐఎఫ్‌బి అభ్యర్థిగా బరిలో నిలిచిన కొలిపాక సంపత్, తన 'సింహం' గుర్తుతో వార్డు రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. అధికార గర్వంతో విర్రవీగే నాయకులకు చరమగీతం పాడాలని, సామాన్యులకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తికే పట్టం కట్టాలని ఆయన పిలుపునిస్తుండటంతో స్థానికుల్లో అనూహ్య స్పందన కనిపిస్తోంది. గల్లీ గల్లీలో ఇప్పుడు సింహం గుర్తు గురించే చర్చ సాగుతుండటం విశేషం. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వార్డులో సాగిన పాదయాత్ర ఒక చారిత్రక ఘట్టాన్ని తలపించింది. కొలిపాక సంపత్ తన ధర్మపత్ని సుమలత ఇంటింటికీ తిరిగి మహిళల మనసు గెలుచుకుంటున్నారు. కేవలం ఓట్ల కోసం వచ్చే వ్యక్తిగా కాకుండా, ఇంటి ఆడబిడ్డలా ఆమె ప్రతి గడపకూ వెళ్లి సమస్యలను ఆరాతీస్తుంటే మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలుకుతున్నారు. వార్డులో నిరుపేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించిన ఆమె, తన భర్త గెలిస్తే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. మహిళా శక్తి తోడవ్వడంతో సంపత్ ప్రచారం మరింత వేగవంతమైంది. అపరిశుభ్రమైన డ్రైనేజీలు, అస్తవ్యస్తంగా మారిన తాగునీటి వ్యవస్థ, వెలగని వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలపై సంపత్ యుద్ధం ప్రకటించారు. అవినీతి రాజకీయాల నీడ పడకుండా, 18వ వార్డును అభివృద్ధిలో జిల్లాలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. యువతకు ఉపాధి మార్గాలు చూపిస్తూ, వార్డు ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కంకణం కట్టుకున్న సంపత్‌కు యువత మరియు వృద్ధుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి, నేడు వార్డు మార్పు కోసం గర్జిస్తున్న సంపత్ రాకతో 18వ వార్డులో కొత్త శకం మొదలవుతుందని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 7వ వార్డు లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జుంబోజు శ్రీమతి సమ్మయ్య ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డు లోనీ అన్ని ప్రాంతాల ప్రజలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు ఇన్చార్జిగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు సెగ్గం రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని ఏడవ వార్డు అభ్యర్థి జంబోజు శ్రీమతిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి రాజేష్ మాట్లాడుతూ ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకొని మంత్రి శ్రీధర్ బాబుకు కానుక అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ఒకసారి అవకాశం ఇవ్వండి అల్గునూర్ అభివృద్ధి చేస్తా.

## బి ఆర్ ఎస్ అభ్యర్థి కాల్వ మల్లేశం..

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు అలుగునూర్ 8వ డివిజన్‌లో రాజకీయ ప్రచారం కంటే ఆడబిడ్డల మనసులు కదిలిన పరిస్థితి కనిపించింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాల్వ మల్లేశం కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పార్టీ పెద్దలు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అయితే ప్రచారం ముగిసే సమయంలో అభ్యర్థి భార్య కాల్వ స్వప్న మాట్లాడారు. మేము రెండు సార్లు ఓడిపోయామని అయినా మీ తీర్పును ఏనాడు తప్పు పట్టలేదని ఈసారి ఒక్కసారి మా మీద నమ్మకం పెట్టి అవకాశం ఇవ్వాలని ఏడుస్తూ తన కొంగు పట్టుకుని ఓట్లు అడగడం అక్కడున్న మహిళల గుండెల్ని తాకింది. ఆ మాటలు వినగానే సభలో చాలామంది మహిళలు కన్నీళ్లు ఆపుకోలేక ఈసారి గెలుపు మీదే బిడ్డా అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీళిళీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు తీళిళీ మండల అధ్యక్షులు రావుల రమేష్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పాక్స్ చైర్మన్ స్వామి రెడ్డి డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్ వివిధ మండల అధ్యక్షులు సర్పంచులు పార్టీ నాయకులు మరియు అలుగునూర్ డివిజన్ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# 11వ వార్డు లో ఓడ్నాల శ్రీనివాస్ ప్రభంజనం

## చివరి రోజు ప్రచార హోరు

<u>మంథని ప్రభాతవార్త:</u>

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ ప్రభంజనం కొనసాగుతుంది. చివరి రోజు సోమవారం ఇంటి ఇంటి ప్రచారం లో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఇక్కడ ఓడ్నల శ్రీనివాస్ గెలుపు బాట లో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారం లో ముందున్నారు. అయన కు వార్డు ప్రజలు ప్రచారం లో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. 11 వ వార్డు ప్రధానంగా వ్యాపార కూడలి కావడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ను గెలిపించు కోవడానికి వార్డు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట నడుస్తూ ప్రచారంలో ముందున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారితో కుటుంబ సభ్యుడిగా ఉంటున్న శ్రీనివాస్ గెలుపు కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహించటం విశేషం. గతం లో మంథని సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితులుగా పేరు ఉన్న శ్రీనివాస్ ను గెలిపించుకుంటే వార్డు పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని భావిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్ , మార్కెట్ ఏరియా,మంత్రివాడ, మసీదు వాడ, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఓడ్నాల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11వ వార్డును అత్యంత సుందరంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో 11వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలను సుందరంగా తీర్చి దిద్దడానికి ప్రణాళికలను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో ఆయన వెంట వార్డు పరిధిలోని అన్ని సామాజిక వర్గాల వారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రచారానికి తెర ప్రలోభాలకు ఎర..!

## మూగబోయిన మైకులు

<u>మంథని ప్రభాతవార్త:</u>

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం సాయంత్రం ప్రచారానికి తెరపడడం తో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అభ్యర్థులు తమ ప్రణాళికలను తయారు చేసుకుంటున్నారు. సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటీగా తమ వార్డుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి శ్రీధర్ బాబు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, టిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, బిజెపి నాయకులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇనుముల విజేత సత్యనారాయణ, సింగారపు కృష్ణయ్య, పోతరవేన క్రాంతి కుమార్ ప్రచారాలను నిర్వహించారు. మంథని పట్టణం అంతా మైకులో తో మారుమొగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. గత వారం రోజుల నుండి మైకుల తో హోరెత్తగా సోమవారం సాయంత్రం మూగబోయింది. ఇక మంగళవారం ఉదయం నుండి బుధవారం తెల్లవారు జాము వరకు ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఆయా వార్డుల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు వారి మద్దతు దారులు ప్రయత్నాలు చేసుకునే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా పోలీసులు తమ నిఘా ను మరింత పటిష్టం చేశారు. మద్యం రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. కాగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు రాబోయే 24 గంటల చాలా కీలకం కానున్నది.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## మద్దతు ప్రకటించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు

<u>మంథని ప్రభాతవార్త:</u>

మంథని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ఆర్యవైశ్య సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్య ఆయన పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# పేదింటి రైతుబిడ్డ గోపు మల్లారెడ్డినే గెలిపించాలి..

## అల్గునూరు ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి వేడుకోలు

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

పేదోడికి, ఉన్నోడికి మధ్య జరుగుతున్న 8వ డివిజన్ కార్పొరేషన్ ఎన్నికల్లో అల్గునూరు ఓటర్లు పేదవాడైన కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్‌అల్గునూరు లోని పలువార్డుల్లో భారీ ర్యాలీ అనంతరం చౌరస్తావద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అక్రమ మార్గంలో ఆస్తులు,డబ్బు సంపాదించిన వ్యక్తి ఒకవైపు, పేద రైతుబిడ్డ మరో వైపు 8వ డివిజన్ ఎన్నికల్లో పోటీ పడుతున్నారని, అల్గునూరు ప్రజలు విజ్ఞతను ప్రదర్శించి పేదింటి బిడ్డ మల్లారెడ్డికే ఓట్లేసి గెలిపించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గోపు మల్లారెడ్డి గెలుపులో అల్గునూరు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అవసరానికి ఆదుకునేవాడు, ఆపద సంపదల్లో ముందుండే మల్లారెడ్డిని గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేసిపెడతారన్నారు. ఆపద ఉన్నప్పుడు వచ్చి సహాయపడే వాడిని కాదని ముసుగేసి పడుకునే వాడిని చేరదీయవద్దన్నారు. అల్గునూరు అభివృద్ధికి ఇప్పటికే ఎంతో చేశానని, మల్లారెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అధికార పార్టీని గెలిపించుకున్నప్పుడే అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ వైషమ్యాల కారణంగా గ్రామంలో చాలా ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని డ్రైనేజీ కాలువ సమస్యకు కార్పొరేషన్ ఎన్నికల వేళ ఎట్టకేలకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు గురించే కాకుండా వ్యక్తిగత పనులు, సమస్యల పరిష్కారం కోసం తనను సంప్రదించాలని, తప్పకుండా ఆ పనులు చేసి పెడతానన్నారు. అవసరం ఉన్నప్పుడు అడగడంలో తప్పు లేదని, అడగనిదే అమ్మ కూడా అన్నం పెట్టదనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి ఎదిగిన గోపు మల్లారెడ్డిని కార్పొరేషన్ ఎన్నికల్లో అల్గునూరు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలనికి కోరారు. నేలతల్లిని నమ్ముకున్న మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, గోపు మల్లారెడ్డిల మధ్య అనుబంధం,చనువు ఉందని, అలాగే పనుల కోసం గట్టిగా కొట్లాటే దమ్ము,ధైర్యం ఉన్న వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగానే అల్గునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. గ్రామానికి 80 ఇందిరమ్మ ఇండ్లు,202 కొత్త రేషన్ కార్డులు, 138 మందికి సీఎంఆర్ఎఫ్ కింద 41.14 లక్షల రూపాయలు, అలాగే కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ కింద లబ్ధిదారులకు 31,03,596 ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించామన్నారు. ఎస్.డీ.ఎఫ్ కింద 70 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. హామీ మేరకు కుల సంఘాలకు స్థలాలు ఇప్పించడమే కాకుండా వాటిని నిర్మాణాలకు అవసరమైన నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. గోపు మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధికి నోచుకుంటుంన్నారు. ఎన్నికల్లో సెంటిమెంట్లకు కాలం చెల్లిందని, జాలిపడి ఓట్లేస్తే గోసపడాల్సి వస్తుందని, అందుకే కార్పొరేటర్ గా మల్లారెడ్డికి గెలిపించేందుకు చేతిగుర్తుపై ఓట్లు వేయాలని డాక్టర్ అనూరాధ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్షి ్మనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, చిందం కిష్టయ్య, దాసం నాగేందర్, మారం కొమురయ్య, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్,ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్, సుధగోని లక్షి ్మనారాయణ, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గసికంటి లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,గోపగోని బస్వ య్యాగౌడ్,గట్టు తిరుపతి,బండారు తిరుపతి, గొట్టె మధు,పొన్నాల సంపత్ పాల్గొన్నారు.







# గెలుపు గుమ్మం ముందు వర్ధినేని...

## -- అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రజాస్వామ్యంలో ప్రజలకు యజమానిగా కాకుండా సేవకునిగా పనిచేస్తానని గత 25 సంవత్సరాలుగా ప్రజా రాజకీయాలలో... ప్రజా నీడలో... ప్రజల వెంట జీవిస్తున్న ప్రజల మనిషి వర్ధినేని రవీందర్ రావు హుజురాబాద్ మున్సిపాలిటీలోని 12వ వార్డులో ప్రజల ఆశీస్సులతో గెలుపు గుమ్మం ముందు సిద్ధమై ఉన్నాడు. ఈ నెల 11న జరగనున్న హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు బోర్నపల్లి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని వర్ధినేని రవీందర్ రావు సోమవారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో బోర్నపల్లి గ్రామపంచాయతీ విలీనం అయిన తర్వాత అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేక పోయిందని, ఇప్పుడు 12వ వార్డును మున్సిపాలిటీకే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని రవీందర్ రావు అన్నారు. తాను గత కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి ప్రేమికుడిగా వేలాది మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలతో పాటుపడ్డనని అన్నారు. 12వ వార్డులోని నిరుపేద బాలబాలికలకు ఆర్థికంగా లేని వారికి అండగా నిలుస్తానని అన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర తనకు ఉందని అన్నారు. మున్సిపాలిటీ వార్డులో ప్రజలకు కనీసం మౌళిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు, విద్యుత్ దీపాలు, పరిశుభ్రమైన నీటిని అందిండచమే లక్ష్యంగా ప్రజల ముందకు వచ్చానని, ఒక్కసారి ప్రజలు తనను ఆశీర్వదించాలని రవీందర్ ప్రజలను కోరారు. రేపు రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రాబోతుందని, 12 వ వార్డును అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్ది, హుజురాబాద్ మున్సిపాలిటీకే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రవీందర్ రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ వార్డులోని అనేక కుల సంఘాలకు తాను వెన్నుదన్నుగా నిలిచానని, తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అంకిత భావంతో, నీతినిజాయితీతో ప్రజల కష్టసుఖల్లో పాలుపంచుకుంటానని రవీందర్ రావు చేతులెత్తి ప్రజలకు అభివాదం చేశారు. ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహిస్తుండడంతో వార్డు ప్రజలు రవీందర్ రావు అడుగడుగున నీరాజనాలు పడుతుండడంతో శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక చొరవతో రవీందర్ రావు గెలుపు నల్లేరు పై నడకల సాగిపోతున్నది.



# 21వ వార్డులో గెలుపు దిశలో దూసుకుపోతున్న నాగుల ప్రేమ్‌సాయి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలోని 21వ వార్డులో గత 15 రోజులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగుల ప్రేమ్‌సాయి వినూత్న రీతిలో నిత్యనూతనంగా ప్రచారం కొనసాగించడం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరు పై ఇంటింటికి అభ్యర్థి నాగుల ప్రేమ్‌సాయి ప్రజలకు వివరిస్తుండడంతో పట్టణంలోని ప్రధాన రహదారి అవడంతో అన్ని వ్యాపార సంస్థల్లో ప్రేమ్‌సాయి ప్రచారం అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుంది. పాత అంబేద్కర్ చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు కుడి వైపున ఉన్న 21వ వార్డును జమ్మికుంట మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు దీటుగా తీర్చిదిద్దుతానని, ప్రధాన రహదారి వెంట అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తానని, ప్రత్యేక ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తానని నాగుల ప్రేమ్‌సాయి ప్రజలకు భరోసా కల్పింస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీ వల్లనే రానున్న రోజుల్లో అభివృద్ధి పనులు జరుగుతాయన్న నమ్మకంతో 21వ వార్డు ప్రజలు నాగుల ప్రేమ్‌సాయికి అండగా నిలిచి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తాను బాధ్యత తీసుకుంటున్నానని ప్రేమ్‌సాయి ప్రజలకు హామీ ఇవ్వడం, 21వ వార్డులోని ప్రధాన రహదారి పై రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ సిఎల్ రెడ్డిలు, అదే వార్డులోని రహదారిపై సోమవారం కార్నర్ మీటింగ్ నిర్వహించడం, అన్ని అభివృద్ధి పనులు సకాలంలో నిర్వహించే బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబు తీసుకుంటున్నాడని హామీ ఇవ్వడంతో 21వ వార్డులో ప్రేమ్‌సాయి గెలుపు ఖరారు అయిపోయిందని వార్డు ప్రజలు జేజేలు కొడుతున్నారు.



# 7వ వార్డులో గెలుపు దిశలో దూసుకుపోతున్న ఆర్యన్ కౌశిక్

## -- కౌశిక్ గెలుపు కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విస్తృత ప్రచారం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని 7వ వార్డులో సబ్బండ వర్గాల పేద ప్రజలు నివసిస్తుంటారు. ఆ వార్డులో అన్ని వర్గాల ప్రజల కోసం మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా జమ్మికుంట మండల పరిషత్ మాజీ చైర్మన్, దివంగత నేత ఏబూసి రామస్వామి తనయుడు ఆర్యన్ కౌశిక్ రాజకీయ అరంగ్రేటం చేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలంటూ.... కారు స్పీడుతో ముందుకు దూసుకుపోతున్నాడు. ఆర్యన్ కౌశిక్ యువకుడు కావడంతో పట్టణంలోని యువత వారి తండ్రి సుపరిచితులు. పెద్ద ఎత్తున కౌశిక్ అండగా నిలిచి గత 15 రోజులుగా 7వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్యన్ కౌశిక్ గెలుపే లక్ష్యంగా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి ఆ వార్డు ప్రజలందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆ వార్డులో అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనకు ఆర్యన్ కౌశిక్ తరపున తాను అండగా నిలిచి పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హామీ ఇవ్వడంతో 7వ వార్డులో ఆర్యన్ కౌశిక్ మరింత ముందుకు దూసుకుపోతున్నాడు. ఈ సందర్భంగా ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ... తన తండ్రి రాజకీయ ఆశయాలు పేదల కోసం ముందుకు కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చానని, గత కొన్ని సంవత్సరాలుగా తన వంతుగా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నానని ఆయన అన్నారు. రైల్వే ట్రాక్‌ను అనుకోని ఉన్న చివరి ఇండ్లను మొదలుకొని ఆర్ అండ్ బి ఇండ్ల వరకు అన్ని వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువల ఆధునిక నిర్మాణం, విద్యుత్ ఫ్లడ్ లైట్ల ఏర్పాటు, శుభ్రమైన తాగునీరును ప్రజలకు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. ఒక్కసారి వార్డు ప్రజలందరూ పెద్ద మనసుతో ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడంతో ఆర్యన్ కౌశిక్ గెలుపు బాటలో దూసుకుపోతున్నారు.



# జమ్మికుంట 19వ వార్డులో దూసుకుపోతున్న కారు...

## -- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా.... ;; జావేద్ (ముంతాజ్ ఆలీ)

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో గతంలో ఎన్నడు లేని విధంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జావేద్ (ముంతాజ్ ఆలీ) కారు గుర్తుతో వీధి వీధిన దూసుకుపోతున్నాడు. ముస్లీం జనాభా అధికంగా కలిగిన 19వ వార్డులో మొదటిసారిగా పట్టణంలో మంచి పేరున్నా కుటుంబం నుంచి విద్యావంతుడైన జావేద్ (ముంతాజ్ ఆలీ) ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావడంతో 19వ వార్డు ప్రజలు జావేద్ (ముంతాజ్ ఆలీ)కు అడుగడుగునా అండగా నిలుస్తున్నారు. 19వ వార్డులో రాజకీయ అనుభవం ఉన్న పలు రాజకీయ పార్టీల నేతలను సైతం జావేద్ (ముంతాజ్ ఆలీ) ప్రచార శైలీ, ప్రజల అండదండలు ప్రత్యర్థులను సతమతం చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జావేద్ (ముంతాజ్ ఆలీ) కు అండగా నిలిచి ఈ ఎన్నికల్లో 19వ వార్డు ప్రజలు రాజకీయాల్లో మార్పు కోరుకోవాలని, 19వ వార్డు పరిరక్షణకు జావేద్ (ముంతాజ్ ఆలీ) ఎన్నిక అత్యంత అవసరం అని, ప్రజలు జావేద్ (ముంతాజ్ ఆలీ) ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొత్తపల్లిలో జరిగిన సభలో వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జావేద్ (ముంతాజ్ ఆలీ) మాట్లాడుతూ... తనకు ఓట్లు వేసి కారు గుర్తును గెలిపిస్తే ప్రజలకు అండదండగా నిలుస్తానని, వార్డు ప్రజల కష్టాసుఖాల్లో పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పిస్తున్నాడు. తనని గెలిపిస్తే జీవితం కాలం ఏనాడు కూడా ప్రజల నుండి ఏమి ఆశించనని, వారి ప్రేమానురాగాలనే కోరుకుంటున్నాని జావేద్ అన్నారు. 19వ వార్డులో అన్ని విధాల మౌళిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రధాన వీధుల్లో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు, మురికి కాలువల ఆధునిక నిర్మాణం, పరిశుభ్రమైన మంచినీరు ప్రజలకు అందించేలా కృషి చేస్తానని అన్నారు. ఒక్కసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే జీవితకాలం ప్రజలకు సేవకుడిలా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చాడు. గడపగడపకు ప్రచారం కొనసాగుతుండడంతో జావేద్ కారు వేగంతో దూసుకుపోతున్నాడు. ఇక ఆయన గెలుపు ఖాయమైనట్లేనని వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు.



# అందరి నోట "" ఆపిల్ గుర్తు "

## -- ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థిని

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధీలోని 5వ వార్డులో గత 15 రోజులుగా స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేస్తున్న పిట్టల అపర్ణ ఇంటింటా ఆపిల్ గుర్తును ప్రచారం చేస్తూ ప్రతి మనిషి ఆపిల్ తింటే జరిగే ఆరోగ్య రహస్యాల పై విస్తృత ప్రచారం వినూత్న రీతిలో చేస్తుండడంతో ఆ వార్డులో పోటీ చేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు అమోమయానికి గురవుతున్నారు. అపర్ణ ఆశించిన రాజకీయ పార్టీ భీ ఫాం లభించకపోవడంతో 5వ వార్డు ప్రజల ఒత్తిడి మేరకు అపర్ణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగింది. ఆ వార్డులో రాజకీయ నేపథ్యం, సామాజిక కార్యక్రమాలు చేస్తూన్న కుటుంబం కావడంతో అపర్ణకు 5వ వార్డు ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థికి అండగా నిలుస్తున్నారు. దీంతో అపర్ణ అన్ని వర్గాల మద్ధతుతో ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతుంది. 5వ వార్డులో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనతో పాటు మరో ప్రత్యేకమైన 5 హామీలు అపర్ణ ప్రకటించడంతో ఆమె ప్రజలకు మరింత చేరువవుతున్నది. వార్డులో ఆడపిల్ల పుడితే రూ. 5116, ఆడపిల్ల వివాహానికి రూ. 5116, దూరదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి దహన సంస్కారాల కోసం రూ. 5000, వార్డులో ప్రధాన వీధుల్లో సిసి కెమెరాల హామీలు ప్రకటించడంతో 5వ వార్డు ప్రజలు ఆలోచనలో మునిగితేలుతున్నారు. రాజకీయ పార్టీలకు దీటుగా అపర్ణ గెలుపుబాటలో ముందుకు సాగుతున్నది. తనకు 11వ తేదిన ఆపిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నేరవేరుస్తానని భరోసా కల్పిస్తుండడంతో 5వ వార్డులో చతుర్ముఖ పోటీ ఏర్పడింది. అపర్ణ హామీలతో ఆపిల్ గుర్తు అందరి నోట వినిపిస్తుంది.



# సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బీఎంఎస్ వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని కోరారు. ఆయన రామగుండం పర్యటన సందర్భంగా బీఎంఎస్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ఏరియా అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్, టీఎస్‌పీసీసీ వంటి విద్యుత్ సంస్థల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు మొత్తం రూ.51,149 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సింగరేణికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, దీంతో బొగ్గు బకాయిలు రూ.21,149 కోట్లకు, విద్యుత్ బకాయిలు రూ.30 వేల కోట్లకు పెరిగి మొత్తం రూ.51,149 కోట్లకు చేరడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో బొగ్గు, విద్యుత్ బకాయిలు కలిపి రూ.26 వేల కోట్లే ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలో మరో రూ.25,149 కోట్ల బకాయిలు పెంచిందని విమర్శించారు.సింగరేణి సంస్థ రోజువారీ ఆర్థిక లావాదేవీల నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, నిధుల కొరత కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు వంటి ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతానికి పైగా రాష్ట్ర జెన్‌కోకే సరఫరా చేస్తున్నప్పటికీ, కొనుగోలు చేసిన బొగ్గుకు చెల్లింపులు చేయకపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందని తెలిపారు.ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని, సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ సెంట్రల్ ట్రెజరర్ ఆకుల హరిన్, జాయింట్ సెక్రటరీ సంగాని సాంబయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లావుల కోటయ్య, తాట్ల లక్ష్మయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, మేడ అజయ్‌కుమార్, ఆరెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సందడికి రాఘవపూర్ ఒగ్గు డోలు కళాకారులు సిద్ధం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ జానపద కళా వైభవం దేశ రాజధానిలో మెరవనుంది.

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు డోలు యువ కళాకారులు జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు సిద్ధమయ్యారు. జాతీయ నాటక పాఠశాల ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 10 నుండి 14 వరకు నిర్వహించనున్న 'బాల్ సంఘం' సాంస్కృతిక ఉత్సవాల్లో ప్రదర్శన ఇచ్చేందుకు రాఘవపూర్ కళాకారులకు ఆహ్వానం లభించింది. ఈ నేపథ్యంలో టీం లీడర్ కుంట సదయ్య, కోటీం లీడర్ కుంట రమేష్ నేతృత్వంలో యువ కళాకారుల బృందం ఇప్పటికే ఢిల్లీకి చేరుకుంది. ఈ ప్రదర్శనలో రాఘవపూర్‌కు చెందిన కుంట శివ, సాత్విక్, అశ్విత్, జంగిలీ అశ్వంత్, రిత్విక్ తేజలతో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన ఒగ్గు శివ కుమార్, నవీన్ కుమార్, అరవింద్, నరేందర్ తమ కళా ప్రతిభను చాటనున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతకు జాతీయ స్థాయి వేదికపై అవకాశం లభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కుష్టివ్యాధి నివారణకు ఉచిత మందులు

కాల్వశ్రీరాంపూర్-ప్రభాతవార్త:



కుష్టి వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని జిల్లా పార మెడికల్ అధికారి బి .దేవి సింగ్ అన్నారు. కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా 15 రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా స్లాక్ అనే కార్యక్రమం ద్వారా మండల కేంద్రంలోని వాసవి డిగ్రీ కళాశాలలో కుష్టు వ్యాధి నివారణ పై సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి సింగ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి వస్తే ప్రారంభ దశలోనే గుర్తించి ఎం డి టి అనే బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు అన్నారు. దీనికి సంబంధించిన మందులు ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి అన్నారు. శరీరంపై మొద్దు బారిన మచ్చలు ఏర్పడే అవి రాగి రంగులో ఉంటాయి అన్నారు. చైర్మము పాలిపోయినట్లు ఉండి మచ్చలపై చెమట రాకకుండా ఉండడంతోపాటు చర్మం కంటే మచ్చలు ఉబెత్తుగా ఉండే ఇలాంటి లక్షణాలు ఉన్నటువంటి వారు కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించి మందులు వాడినట్లయితే ఎలాంటి అంగవైకల్యం రాకుండా పూర్తిగా తగ్గిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, మహేందర్, సత్యనారాయణ రావు, హెచ్ఈఓ శ్రీనివాస్ వినీత్, కళాశాల ప్రిన్సిపాల్ జక్కుల కుమార్, ఏఎన్ఎం సూత్రాల సరోజన, ఆశా కార్యకర్తలు శారద, భూలక్ష్మి ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ రామగుండం కమిషనరేట్‌లో ఆంక్షల పహారా

## -సీపీ అంబర్ కిషోర్ ఝా కీలక ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌ను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఆంక్షలు ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు, మళ్లీ ఫిబ్రవరి 13వ తేదీ కౌంటింగ్ రోజున ఫలితాలు వెల్లడయ్యే వరకు పకడ్బందీగా అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సీపీ వివరించారు.

# ఘనంగా నాగుల మల్లన్న లగ్గం పట్నం

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం నాగుల మల్లన్న లగ్గం పట్నం యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.నాగుల మల్లన్న కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కత్తెర్ల లక్ష్మణ్ యాదవ్, నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి,కాల్వ మల్లేశం,మారం మల్లేశం,సందనవేని శ్రీని వాస్, చంద్రయ్య, తమ్మనవేణి సదయ్య,పోశాలు,మల్లయ్య,కత్తెర్ల శ్రీనివాస్, రాజయ్య, సంగెం వేణుగోపాల్,అడ్డగుంట పర్శరాములు,కోడూరి ప్రవీణ్, యాదవ సంఘం సభ్యులు,ఒగ్గు కళాకారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయితీలో గ్రామ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కుష్టి వ్యాది పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒంటి మీద ఏవైనా మచ్చలు వచ్చి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే వెంటనే సమీపంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని,దీనిని ప్రాథమిక దశలోనే నివారించడం సాధ్యమవుతుందని ఇది అంటూ వ్యాది కాదని ప్రజలందరూ కుష్టి వ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్,కల్లెపెల్లి మహేందర్, పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఏఎన్ఎంలు రుక్మిణి, అరుణ,ఆశా వర్కర్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో నూతన బంకర్ పనులను పరిశీలించిన డైరెక్టర్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియా సిహెచ్‌పిలో నూతనంగా నిర్మిస్తున్న 5



ఎంటిపిఎ బంకర్ పనులను సోమవారం డైరెక్టర్ (ఈ అండ్ యం) తిరుమల్ రావు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్జీ2 జనరల్ మేనేజర్ బి. వెంకటయ్యతో కలిసి పర్యటించిన ఆయన, బంకర్లతో పాటు వాటికి అనుబంధంగా ఉన్న ఫీడర్లు, బెల్ట్ ద్వారా బొగ్గు సరఫరా జరిగేందుకు నిర్మితమవుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి, పనుల్లో నెలకొన్న సాధకబాధకాలను చర్చించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాలో ఈ బంకర్ కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే పనులను పూర్తి రక్షణ ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జియం మాలోత్ రాముడు, ఎజియం (ఈ అండ్ యం) సుజన్ మెహ్రా, సిహెచ్‌పి ఇంజనీర్లు శ్రీనివాస్, గబేలా, సివిల్ ఎస్.ఈ బాలరాజు, వినాయక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.పి. రాజయ్య, షిఫ్ట్ జమేదార్ శ్రీనివాస్, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో రైళ్ల హాల్టింగుకు కృషి చేయాలని ఎంపీ వంశీకి వినతి

ఓదెల,ప్రభాతవార్త:



న్యూఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నివాసంలో ఓదెల రైల్వే స్టేషన్లో కరీంనగర్ టు తిరుపతి హాల్టింగ్ కొరకు అలాగే అండమాన్ రైలు హాల్టింగ్ పొత్కపల్లి, కొలనూరు రైల్వే స్టేషన్ అజినీ రైలు హాల్టింగ్ సికింద్రాబాద్ వరకు పొడగింపు కొరకు ఎంపీ వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ సోమవారం ఎంపీకి వినతి పత్రం అందజేశారు తక్షణమే వారు స్పందించి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రైల్వే శాఖ మంత్రిని కలిసి ఓదెల మండలం రైళ్ల హాల్టింగ్ పలు రైళ్ల గురించి వారికి వివరించి ఎక్స్‌ప్రెస్ రైలు హాల్టింగు కు కృషి చేస్తానని పూర్తి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ లీడర్ అల్లం సతీష్ తెలిపారు

## ఈనెల12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చెయ్యండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త,



స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరణ చేసి మాట్లాడారు దేశంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంప్ తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని దేశ ప్రజలకు కార్మిక వర్గానికి నష్టపరిచే విధంగా ఉన్నది అని అన్నారు మన దేశ లో ఉన్న వాణిజ్య సరుకులను విదేశాలకు సరఫరా చేయడానికి పన్నులు విధిస్తూ విదేశాల సరుకులు మన దేశానికి దిగుమతి చేసుకోవడానికి పన్నులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు అని నిర్ణయాన్ని ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే మూడు వర్గ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు చొప్పదండి మండల కన్వీనర్ గంగిపల్లి కుమారు కో కన్వీనర్ మారంపల్లి నాగభూషణం కమిటీ సభ్యులు దుస నర్సింగ్ శ్రీనివాసు గుండేటి శేఖర్ పెద్ది రవి రమేష్ సత్తయ్య ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ తెలంగాణకు శనిలా దాపురించాడు

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి

### చొప్పదండి ఎన్నికల ప్రచారంలో

### మాజీ ఎంపీ వినోద్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు శనిలా దాపరిచాడని మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. చొప్పదండి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల లో భాగంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ తో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తానని, కళ్యాణ లక్ష్మి ్మ పథకం కింద లక్ష 16 వేల తో పాటు తులం బంగారం ఇస్తానని రైతు బంధు 15000 ఇస్తానని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ప్రజలను నమ్మబలికి మోసపూరిత హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేశారనిఆరోపించారు .కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ 14 వార్డుల అభ్యర్థులు, మాజీ జెడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య మాచర్ల సౌజన్య వినయ్, సర్పంచులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ,గడ్డం చుక్కారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, నాయకులు నలుమాచు రామకృష్ణ, వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, పాల్గొన్నారు.



## ముగిసిన పుర ప్రచార పర్వం

### ఓటరు ప్రలోభాలకు సర్వం సిద్ధం

### మద్యం, డబ్బుల పంపిణీకి ప్రయత్నాలు

### కుల సంఘాలకు విందులు భారీగా మద్యం నిలువలు

చొప్పదండి ప్రభాతవార్త,

పురపాలక సంఘం ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది నోటిఫికేషన్ తర్వాత ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారంలో బిజీ బిజీగా తిరిగి ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి బలాబలాలను ప్రజల ముందు నిరూపించుకున్నారు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారపర్వం ముగియడంతో ఇక ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు పోటీ బరిలో ఉన్న అభ్యర్థులు అందరూ వార్డులలో మద్యం పంపకానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం ఓటుకు నోటు కూడా పంచేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని సమాచారం కొందరు అభ్యర్థులు ఇప్పటికే కుల సంఘాలకు కొందరు నాయకులకు విందులు వినోదాలు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటున్నారు చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉన్నాయి 14 వార్డులలో 64 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు ఈనెల 11న ఎన్నికలు ఉండడంతో ఓటర్ నాడి పట్టుకునేందుకు ప్రలోభాల ఇరను వేస్తున్నారు ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు వారి అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్య నాయకులతో ప్రచార పర్వాన్ని చేపట్టి పార్టీల బలాబలాలను చూపెట్టుకున్నారు ఓటర్లకు గుట్టు చప్పుడు కాకుండా మద్యం డబ్బు పంపిణీ చేసేందుకు నాయకులు అన్ని సర్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం ఎన్నికల అధికారులు గట్టి నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు

## కాంగ్రెస్ కు ఓటు వేస్తేనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈరోజు పురపాలక సంఘం ఎన్నికల ప్రచార లో పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చాలని మరికొన్ని హామీలు దశలవారీగా అమలు చేస్తారని అన్నారు చొప్పదండి పట్టణంలో డబుల్ బెడ్ రూములు ఇవ్వకుండా గత ప్రభుత్వం ఇబ్బందుల గురిచేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను అందజేశామని అన్నారు చొప్పదండి మండలంలో 700 పైగా ఇందిరమ్మనులను మంజూరు చేస్తామని పేర్కొన్నారు మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు చెప్పండి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పడానికి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు పట్టణంలోని 14 వార్డులలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయవద్దని అన్నారు గత పది సంవత్సరాలలో పాలకులు చొప్పదండిని నిరక్ష్యాన్లికి గురి చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న మాజీ ఎంపీపీ గుర్రం భూమిరెడ్డి అన్ని వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు

## వెంకటేశ్వరుని దేవాలయం నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు ఆలయం నుండి అనుమతులను ఇప్పించాలని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం ను కుల సంఘాల నాయకులు చీకట్ల లచ్చయ్య కటకం భూమయ్య తదితరులు కోరారు గతంలో ఆదరణకు నోచుకున్న కళ్యాణమండపం నేడు నిరాధారణకు గురైందని మిగిలిన స్థలములో వెంకటేశ్వరుని దేవాలయాన్ని నిర్మిస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుందని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి అనుమతులను ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు

# చొప్పదండి వార్త

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

గంగాధర,ప్రభాత వార్త :



మండలం లోని ఆచంపెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గర్షకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కే వై సీ ప్రాముఖ్యత సైబర్ మోసాల నివారణ,బీమా సేవలు,వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటలు పాడుతూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్,సెక్రటరీ స్వప్న,వార్డ్ మెంబర్స్,మహిళా సంఘాల అధ్యక్షులు,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో ధైర్యంగా నిలిచిన చిన్నారి త్రినయనకు ప్రశంసలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



అత్యవసర సమయంలో భయపడకుండా తన తల్లిదండ్రులతోపాటు మిగతా 9 మంది బంధువులను సమయానుకూల ఆలోచనతో ప్రాణాపాయ స్థితిలో నుండి కాపాడిన త్రినయనను లిటిల్ జీనియస్ స్కూల్ కరస్పాండెంట్ బండి మహాదేవ్, ప్రిన్సిపల్ వినోద లు ప్రశంసించారు. ఈ సందర్భంగా బండి మహాదేవ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న త్రినయన, తల్లిదండ్రులు, 8 మంది బంధుమిత్రులతో కలిసి తేదీ 4 జనవరి, 2026 రోజున టవేరా వాహనంలో దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు మూడు బొమ్మల మేడిపల్లి స్టేజి వద్ద టవేరా వాహనం ఆర్టీసి బస్సు ను ఢీ కొట్టగా అందులో ప్రయాణిస్తున్న 11 మందిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. త్రినయన తల్లిదండ్రులు ఇద్దరికీ రక్తస్రావం అవుతున్నప్పటికీ భయపడకుండా వారి ఫోనుల ద్వారా బంధుమిత్రులకు విషయాన్ని చేరవేసి అపోలో హాస్పిటల్ కి తరలించి వారిని కాపాడింది. చిన్నారి ధైర్యానికి అపోలో హాస్పిటల్ సిబ్బంది కూడా ప్రశంసించారు. అత్యవసర పరిస్థితులలో అధైర్య పడకుండా సమయానుకూల ఆలోచనలతో పరిస్థితులను



ఎదుర్కొన్న త్రినయనను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల విద్యార్థులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి మహాదేవ్ ప్రైమరీ ప్రిన్సిపల్ కొత్తవినోద, కల్వకుంట్ల రాధాకృష్ణ, కటుకం సంధ్యారాణి, కొత్త రాజు, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య వివాదం..!

**-పట్టించుకోని ఉపాధ్యాయులు**

**-ఒక విద్యార్థికి తీవ్రగాయాలు**

**-విద్యార్థిని దవాఖానకు తరలింపు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం నెలకొనగా ఓ విద్యార్థికి తీవ్రగాయాలైన ఘటన కోనరావుపేట మండలంలోని మరిమడ్ల ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. విద్యార్థులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు పదో తరగతి విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న ఉపాధ్యాయులు తమ ఫోన్‌లలో లీనమై పోగా విద్యార్థుల మధ్య గొడవ తీవ్రస్థాయికి చేరింది. ఇదే క్రమంలో ఓ విద్యార్థిని బలంగా ముక్కుపై దాడిచేయడంతో కింద పడిపోగా తీవ్రగాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన ఉపాధ్యాయులు సదరు విద్యార్థిని ఇంటి వద్ద దింపివేసి వచ్చారు. ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం సిరిసిల్లలోని ఓ ప్రైవేటు దవాఖనకు తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థి ముక్కు బాగంలో ఎముక విరిగిందని, అపరేషన్ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇది ఇలా ఉండగా పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ జరిగితే ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని, విద్యార్థికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని తల్లిదండ్రులు, స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీనంతటికి కారణామా లేక జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉండడమే ఈ ఘటనకు దారితీసిందా తెలియాల్సి ఉంది.

## విద్యార్థులకు అభినందనలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గ సీఎం కప్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్పంచ్ శ్రీహరి, ఉప సర్పంచ్ లంబ రాజులు అభినందించారు. ఈ నెల 4,5,6 న రుద్రంగి మండల కేంద్రంలోని పాఠశాల గ్రౌండ్ లో జరిగిన వేములవాడ అసెంబ్లీ స్థాయి సీఎం కప్ పోటీల్లో కోనరావుపేట మండలం నిజామాబాదు పాఠశాల బాలికలు వాలీబాల్ లో ద్వితీయ స్థానం, షాట్పుట్ లో నందు మొదటి స్థానం, జైశ్వాల్ జావలిన్ త్రో లో మొదటి స్థానం, హనీష్ యోగ లో మొదటి స్థానం, శర్వాణి చెస్ లో ద్వితీయ స్థానం సాధించారు.త్వరలో జిల్లా స్థాయి సిరిసిల్ల లో జరిగే పోటీలకి ఎంపిక అయినట్లు మండల కన్వీనర్ సదానందం తెలిపారు. వారిని అభినందించిన వారిలో వార్డ్ మెంబర్ శివకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం 4 లక్షలు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి హుండీని లెక్కించారు. స్వామివారికి రూపాయలు నాలుగు లక్షల 12వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ జెపి రావు, సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబులు తెలిపారు.

## మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

నూతన కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త కోనరావుపేట:



మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ఎస్ మండల నాయకులు వార్డు సభ్యులు ముడారి శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగాకోనరావుపేట గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కూర బాబు ఉపాధ్యక్షులు మురారి నర్సయ్య కార్యదర్శి కొమ్ముకాశీరాజు ముఖ్య సలహాదారులు కూర లక్ష్మణ్ కూర జలంధర్ కూరరాజు కూర పోచయ్య మంగళపల్లి పోచయ్య లను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంగంగపుత్రులకు ప్రత్యేక నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలు సొసైటీకి ప్రత్యేక నిధులు ఇచ్చి గంగపుత్ర సంఘాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కూర పోచయ్య మంగలి పెల్లి పోచయ్య కూర లక్ష్మణ్ కూర బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మహిళా సంఘ ( వివో) భవన నిర్మాణానికి గ్రామ సర్పంచి కటకం మల్లేశం ఎంపీడీవో రాధ తో కలిసి సోమవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే సహకారంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామన్నారు, అలాగే ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఇసాక్,వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అవసరమైతేనే రాత్రిపూట బయటికి వెళ్లాలి

చిరుత సంచారం పై అటవీశాఖ అధికారుల అవగాహన

సెక్షన్ ఆఫీసర్ అయూబ్ ఖాన్



**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:** చిరుత సంచారంతో అవసరమైతేనే ప్రజలు రాత్రిపూట బయటకి వెళ్ళాలని లేని పక్షంలో ఇంట్లోనే ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆయూబ్ ఖాన్ సూచించారు. సోమవారం మండలంలోని మరిమడ్ల గ్రామంలో చిరుత సంచారం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య గురుకుల పాఠశాల స్కూల్ వద్ద కు రాత్రిపూట ఎవరు బయటికి రాకుండా అవసరమైతే గుంపులుగా రావాలని సూచించారు. ఊరి బయట అడవి దగ్గరగా జంతువులను, ఆవులు, దూడలు కట్టి వేయవద్దన్నారు.పొలాలకు వెళ్లేవారు రాత్రివేళలో కాకుండా, వెలుతురు సమయంలో వెళ్లాలన్నారు. ఆయన వెంట బీట్ ఆఫీసర్ కిరణ్, సిబ్బంది ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవోకు సమ్మె నోటీస్

ప్రభాతవార్త కోనరావుపేట:



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కోనరావుపేట ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు సోమవారంసమ్మె నోటీసునుఅందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వీరి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు సమ్మెలో ఉంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు అబ్బ సాని బిక్షపతి బత్తుల రమేష్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడ మున్సిపాలిటీలో నిషేధాజ్ఞలు

– ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్

**వేములవాడ, ప్రభాతవార్త:**వేములవాడ మున్సిపాలిటీకి ఈ నెల 11న జరుగనున్న ఎన్నికల దృష్ట్యా పట్టణంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నిషేదాజ్ఞలు విధిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 9 సాయంత్రం 5గంటల నుంచి 11వ తేదీ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, ఆయుధాలు ధరించడం, సభలు, ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు 48గంటల ముందు నుంచి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని, మైకులు, టీవలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ప్రచారం చేయకూడదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలందరూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

వేములవాడ, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రాలను ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్‌లతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పంపిణీ కేంద్రాల పాత్ర కీలకమని, ఎక్కడా చిన్న పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధులకు హాజరయ్యే ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీ సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, కేంద్రాల వద్ద తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం ఎన్నికల విధులపై సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహశీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో మాహా శివరాత్రి సందర్భంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఈ నెల 15వ తేది ఆదివారం జరగనుండగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక సోమవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు కు ఆలయ చెర్మెన్ పల్లికొండ రెడ్డి అందించి ఆహ్వానం పలికారు. తప్పకుండా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తానని చల్మెడ తెలిపారు. ఆలయ చెర్మెన్ వెంట కంటె రెడ్డి, మంచె రాజేశం, గెంటె ప్రశాంత్ లు ఉన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న

రామగిరి ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కోరుతూ ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం ఆర్జీ 3 కాంట్రాక్ట్ కార్మికుల సెక్షన్ల వద్ద ఆయన గేట్ మీటింగ్ నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కార్మికులను కలుస్తూ



సమ్మె ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టీ యు నాయకులు ఏం. లక్ష్మీ, ఎస్.రజిత, ఆర్.రాధ, ఏం.విజయ, సావిత్రి, రుక్మిణి, స్వప్న, అంగురీ లక్ష్మీ, కే.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సేవా అధ్యక్షురాలికి స్వాగతం పలికిన సేవా సభ్యులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీకాలనీ సేవా భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేవా అధ్యక్షురాలిగా నూతనంగా విచ్చేసిన ఎస్.తిరుమల మధుసూదన్, ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కే.వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, సేవా సభ్యులు పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతించారు. సేవా సభ్యులందరూ తమను పరిచయం చేసుకుని తాము నేర్చుకున్న వృత్తి విద్యల గురించి, పొందుతున్న స్వయం ఉపాధి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం వేరే కంపెనీలో ఉండదని, చక్కగా మహిళలు నిరుద్యోగ యువత జీవనోపాధి పొంది కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే వృత్తి శిక్షణలు సింగరేణి సేవాసమితి తోనే సాధ్యం. మీరు చాలా రకాల వృత్తులు నేర్చుకున్నారని తెలిసి ఆనందంగా ఉందని అన్నారు.అయితే నేర్చుకున్నశిక్షణ వినియోగించి ఆర్థికంగా కుటుంబానికి సహకరించినపుడే ఫలితం ఉంటుంది. మీరందరూ సొంత యూనిట్లు నెలకొల్పుకుని సంపాదిస్తూ నలుగురికి ఉపాధి కల్పించవలసిందిగా కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపియం సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## దరియాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌ను సర్పంచ్ రాపల్లి రాజయ్య సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జావా తాగారు. అనంతరం మోడల్ స్కూల్‌లో విద్యా ర్థులకు అందిస్తున్న భోజనం, జావా, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భోజనం నాణ్యత పాటించాలని అన్నారు.

## బ్యాట్‌తో తుఫాన్.. బంతితో సంచలనం.

తక్షి ల్ ఆల్‌రౌండ్ షో.. 186 పరుగులు, 4 వికెట్లు

కరీంనగర్ జట్టుకు విజయం, కెప్టెన్‌గా అరుదైన ఘనత



కొడిమ్యాల, ప్రభాతవార్త:హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (బీడిటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్19 అంతర్ జిల్లాల వన్ డే క్రికెట్ టోర్నమెంట్‌కు కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థి ఎర్రోజీ తక్షిల్ ఎంపికై జిల్లాకు గర్వకారణమయ్యాడు. తక్షిల్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాలలో ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు తక్షిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తూ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. సోమవారం వరంగల్‌లో ఆదిలాబాద్ జిల్లా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో తక్షిల్ అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. 122 బంతుల్లో 186 పరుగులు (16 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసి నాట్ అవుట్‌గా నిలిచి జట్టును భారీ స్కోర్‌కు నడిపించాడు. అంతేకాక బౌలింగ్‌లో కూడా చక్కని ప్రతిభ చూపించి 4 వికెట్లు తీసి ఆదిలాబాద్ జట్టును కట్టడి చేశాడు. తక్షిల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కరీంనగర్ జిల్లా జట్టుకు విజయం అందించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, స్పోర్ట్స్ ఇంచార్జ్ బి. భాస్కర్, క్లాస్ టీచర్ జయపాల్ రెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తక్షిల్‌ను ఘనంగా అభినందించారు. అతడు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ చూపించాలని ఆకాంక్షించారు.

## జిల్లా స్థాయిలో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి

-జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి ప్రభాతవార్త:



రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించి మంథని జేఎన్టీయూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ అన్నారు.మంథని నియోజక వర్గ స్థాయి సీఎం కప్ విజేతలైన జేఎన్టీయూ మంథని విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలో విజేతగా వాలీబాల్, ఖోఖోలో ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ పేరుపేరునా అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి ,జి. సునీల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు జిఎంను ఆహ్వానించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని ఆర్.జి త్రి జిఎం సుంకర మధుసూదన్ ను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆహ్వానించారు. గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని జిఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు.





## సౌభాగ్య డిపాజిట్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ విబి ప్రసాద్



ముత్తారం, ప్రభాతవార్త: సౌభాగ్య డిపాజిట్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ విబి ప్రసాద్ అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ విబి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై గ్రామ ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ.. బ్యాంకులో అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలైన పిఎంజెజెబివై (రూ.436), పిఎంఎస్‌బివై (రూ. 20) తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు వారు జీవన్ జ్యోతి బీమా, అలాగే 70 ఏళ్ల పైబడిన వారు సురక్ష బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెబుతూ.. ఎవరికీ మీ ఓటీపీ, సీవీవీ, ఏటీఎం పిన్ నంబర్లు తెలపకూడదని, వాట్సాప్‌లో వచ్చే ఏపీకే లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. ఇదే క్రమంలో బ్యాంక్ కొత్తగా ప్రవేశపెట్టిన సౌభాగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గురించి వివరిస్తూ.. 333 రోజుల కాలపరిమితికి 8.5శాతం అత్యధిక వడ్డీ అందిస్తున్నామని, ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా తెరిచి క్రాప్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ వంటి రుణ సదుపాయాలను వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి, సెక్రెటరీ రాజేందర్, క్యాషియర్ రాజు, కౌన్సిలర్ వరుణ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆది వరహా స్వామిని దర్శించుకున్న ఏసీపీ

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామిని మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసిపి ఆరే. వెంకటేశ్వర్లు సతీసమేతంగా సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అర్చన చేయించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏసీపీ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపండు మధు, మట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల ప్రత్యేక అధికారి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రాయికల్ కేంద్రంలో పర్యటించిన ఎన్నికల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై అధికారులకు సూచనలు పలు చేశారు.పోలింగ్ రోజున వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కార్యాలయంలో పీవో మెటీరియల్ నిల్వలను తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి లభ్యతపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరగాలని సూచించారు.ఎటువంటి లోపాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎం.పి.డి.వో చిరంజీవి, ఏతు లక్ష్మి , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి

పనిచేసే కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పనిచేసే కౌన్సిలర్ లని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుపట్టణంలోని 12 ,23,42 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఆకారపు రూప, సౌజన్య నిఖిల్ రెడ్డి కు మద్దతుగా మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూవార్డు సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పోరాడినాను అన్నారునాకు జరిగిన అన్యాయం జరిగింది..పదేళ్లుగా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత సేవ చేస్తామని అభ్యర్థిని రూప అన్నారు.సామాజిక సంఘ సేవకురాలిగా రూప పనిచేస్తుంది అన్నారుఅందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తుంది..ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కనీస వసతులు కల్పిస్తామని భరోసా కల్పించారు.పోటీలో నిలిచిన అభ్యర్థుల్లో అందరికీ అందుబాటులో ఉండే అభ్యర్థిని రూప ను గెలిపించండి అన్నారు.నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి నేను అండగా నిలవాల్సిన బాధ్యత నా పై ఉంది అన్నారు ఆత్మ గౌరవం.. అవకాశ వాదులు మధ్య జరుగుతున్న పోటీ అన్నారు అవకాశవాదులకు బుద్ధి చెప్పి, తరిమి కొట్టండి అన్నారు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి అవకాశం ఇవ్వండి అన్నారు మనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు 30 మంది కార్యకర్తలను రోడ్డున పడేశారు అన్నారు బీ ఫామ్ వచ్చిన తర్వాత లాక్కున్నారు అన్నారు నిజాయితీకి.. అవకాశవాదానికి మధ్య పోరాటంలో మద్దతు ఇవ్వండి.. నా





రాజకీయ జీవితం నల్లేరు పై నడక కాదు.. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్నా..నా చివరి జీవితం చివరి అంకం వరకు ఎన్ని ఒడిదుడుకులైన ఎదుర్కొంట.. నా కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేస్తా..మీకు సేవ చేసేందుకు ముందుకు వచ్చింది.అండగా నిలబడి..ఆశీర్వదించండి అన్నారు ఏ అపద ఉన్న ఒక్క ఫోన్ కాల్‌తో మీ ఇంటి ముందట నిలబడి సేవలు అందిస్తుంది..ఆలోచించండి.. అవకాశం ఇవ్వండి..అభ్యర్థి రూప ను గెలిపించాలని పిలుపునిచ్చారు.రూప కు వేస్తే.. జీవన్ రెడ్డి కి ఓటు వేసినట్టే నాని పేర్కొన్నారు

# జగిత్యాల బల్దియాపై గులాబీ జెండా ఎగరవేస్తాం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల బల్దియా పై గులాబీ జెండా ఎగరవేస్తామని జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు సోమవారం మాజీ మంత్రి రాజేశం గౌడ్ తో కలసి జగిత్యాల పట్టణంలోని 7 14 15 16 28 29 32 మరియు 38 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కోరుగంటి రాము దొనకంటి హరిత కృష్ణ మల్లీశ్వరి నక్క గంగాధర్ చిట్యాల లత నారాయణ నచుపెల్లి రాధ రెడ్డి మరియు బొల్లరపు కళ్యాణి నవీన్ తాడెపు



మానస మహేశ్ లకు మద్దతుగా ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు విసుగు చెందారని తగిన బుద్ధి చప్పాలని అన్నారు. జగిత్యాల పట్టణానికి 4500 డబ్బులు మంజూరు చేసి పేదల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని పేద ప్రజల బాగుండాలని ఆలోచించే నాయకుడు కేసీఆర్ అని అన్నారు. గత పది సంవత్సరాలలో జగిత్యాల పట్టణం అభివృద్ధి జరిగిందని జగిత్యాల పట్టణ ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జగిత్యాల పట్టణ ప్రజలను కోరారు. జగిత్యాల బల్దియా పై తప్పకుండా గులాబీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధికి రాబోయే శాయా శక్తులకు కృషి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నా సాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల రాయికల్ పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి రాబోయే రెండున్నర సంవత్సరాల కాలం అత్యంత కీలకమని, ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. సోమవారం జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాజకీయ ఒత్తిళ్లను, సవాళ్లను ఎదుర్కొంటూ నియోజకవర్గ ప్రయోజనాలే పరమావధిగా తాను పని చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నయావరు రోడ్డు విస్తరణ పనులను రాబోయే కాలంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉండేందుకు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.జగిత్యాల జిల్లా



కేంద్రం మరింత వేగంగా అభివృద్ధి చెందేలా కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని, ఇందులో భాగంగా బైపాస్ రోడ్లతో ప్రధాన రహదారుల అనుసంధానం.నూతన పురపాలక సంఘ భవనం, యువత కోసం మినీ స్టేడియాల నిర్మాణం.అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ.ప్రధాన కూడళ్లను సుందరమైన జంక్షన్లుగా తీర్చిదిద్దడం. వంటి కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు జగిత్యాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన నిధులు విడుదల చేస్తామని గట్టి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. తాను బలపరిచిన వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తేనే, ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి అభివృద్ధి పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయగలనని స్పష్టం చేశారు.మేధావులు, విద్యావంతులు, మహిళలు మరియు యువత అభివృద్ధి ఫలాలను దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని కోరారు. “ప్రతి ఎన్నికలో నాపై నమ్మకం ఉంచి బాసటగా నిలిచిన పట్టణ ప్రజలు,ఈసారి కూడా నా బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలి అని డాక్టర్ సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు

# ధర్మపురి వార్త



## బ్యాంకు ఖాతాలకు కేవైసీ అనుసంధానం తప్పనిసరి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ కేవైసీ నో యువర్ కస్టమర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, అలా చేయడం ద్వారా భవిష్యత్తులో బ్యాంకింగ్ లావాదేవీలలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సీఎఫ్ఎల్ సెంటర్ ఫర్ ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్లు సూచించారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో సీఎఫ్ఎల్ వారి ఆధ్వర్యంలో నో యువర్ కస్టమర్ కేవైసి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాకు కేవైసీని అనుసంధానం చేసుకుని, బ్యాంకింగ్ సేవలను నిరంతరంగా పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ కాశ అంజలి గంగాధర్,పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి విక్రం,సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్ పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మహాత్మా జ్యోతి బా పూలే కళాశాల విద్యార్థులు



**ధర్మపురి,ప్రభాతవార్త.** ఇటీవల ధర్మపురిలో నిర్వహించిన సీఎం కప్ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో ధర్మపురికి చెందిన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. కబడ్డీ లో అండర్ 18 విభాగంలో క్రీడాకారులు గణేష్ , దిల్ కుష్ లు, వాలీబాల్ విభాగంలో లోకేష్,అశోక్ లు, అథ్లెటిక్స్ విభాగంలో ప్రేమ్ దాస్, 100 మీటర్స్ పరుగు పందెంలో వంశీ,400 మీటర్స్ విభాగంలో జగదీష్ లు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాధా కిషన్, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, పీడీ వేణు, అధ్యాపకులు సదరు విద్యార్థులను అభినందించారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ఎన్నికల విధులు నిర్వర్తించాల్సి ఉన్న పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్టీపీసీ ఎంప్లాయీ డెవలప్మెంట్ సెంటర్‌లో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.విధుల్లో నిమగ్నమై ఉండటంతో పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించలేని పోలీస్ సిబ్బందికి ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో పోలీసులు వినియోగించుకున్నారు. సోమవారం వరకు పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యం ఉపయోగించుకున్న ఉద్యోగుల సంఖ్య 467కు చేరినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించామని పేర్కొన్నారు.




# ఐదవ వార్డులో సహేందర్ రెడ్డి గెలుపు లాంఛనమే

### -తమ కుటుంబ సభ్యునిగా భావిస్తున్న వార్డు ప్రజలు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని 5వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఇక్కడ లాంచనంగా మారిందనీ వార్డు ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి స్థానికుడు కాదని కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని సహేందర్ రెడ్డి కుటుంబం తో ఈ ప్రాంత ప్రజలకు సంబంధాలు ఉన్నాయని సహేందర్ రెడ్డి తమ ఇంటి మనిషిగా భావిస్తున్నామని వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డులో ఆయన సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డ్ పరిధి లోని మహిళలకు ఉపాధి కల్పించే విధంగా తాము ప్రణాళికలను తయారు చేసుకున్నామని రానున్న రోజుల్లో వాటిని అమలు చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా 5వ వార్డు పరిధిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి అండగా నిలుస్తున్నారు. వార్డు పరిధిలోని మహిళలు, రైతులు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించడం విశేషం. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కోసం సహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారు. అదేవిధంగా సహేందర్ రెడ్డి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి ఈ ప్రాంత రైతులతో మంచి సంబంధాలు ఉండటం తో రైతులు సైతం సహేందర్ రెడ్డి గెలుపు కోసం వారే స్వచ్ఛందంగా ప్రచార బాధ్యతలను భుజాల మీద వేసుకొని నిర్వహించడం విశేషం. ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి చదువుకున్న వ్యక్తి, న్యాయవాది కావటం ఈ ప్రాంత ప్రజల కు ఎంతో ఉపయోగకరంగా మారను న్నదని ప్రజలు భావిస్తు న్నారు.



ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి విజయం నామమాత్రమే అని వార్డు ప్రజలు అంటున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరి తగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ప్రచారంలో ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి తో పాటు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, అంబటి సత్యనారాయణ మాదేశి పద్మ , మోహన్ యాదవ్, జానీ ,నాగవెల్లి మహేష్, ఉప్పలపాటి జానీ ,కామని రమేష్, అంబటి సాయి కిరణ్, మిట్టపల్లి కిషోర్, దూడపాక రాజశేఖర్, మంథని సమ్మయ్య, గోరంట్ల సుధాకర్ పెరుకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజలే నా కుటుంబం.మీ ఆశీర్వాదమే నా బలం

### -అభివృద్ధే లక్ష్యంగా మరోసారి ఆశీర్వదించండి

### -వార్డును ఇంకా ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతా

### -చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### -40 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 40వ వార్డు సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, తనను మరోసారి ఆశీర్వదించాలని కౌన్సిలర్ అభ్యర్థి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఓటర్లను అభ్యర్థించారు.సోమవారం వార్డులోని పలు వీధుల్లో ఆమె ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40వ వార్డు ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యురాలిలా ఆదరించారని, వారి




ఆశీర్వాదమే తన బలమని పేర్కొన్నారు. వార్డు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని భావోద్వేగంతో తెలిపారు.గతంలో 40వ వార్డులో గల్లీలు చాలా ఇరుకుగా ఉండేవని,కనీసం ఒక కారు వెళ్లే అవకాశం కూడా లేక ప్రజలు ఇబ్బంది పడేవారని ఆమె గుర్తు చేశారు.తాము గెలిచిన తర్వాత ప్రజలందరినీ ఒప్పించి,సెట్ బ్యాక్ చేయించడం ద్వారా రోడ్లను వెడల్పు చేసి,అవసరమైన మౌలిక వసతులు కల్పించామని వివరించారు.11 నెలల పాటు జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన అనుభవంతో పాటు,కౌన్సిలర్‌గా వార్డు సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని ఆమె పేర్కొన్నారు.వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందజేస్తానని పేర్కొన్నారు.వార్డులో ఇంకా మిగిలి ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.40వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని జ్యోతి లక్ష్మణ్ స్పష్టం చేశారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ ప్రచారంలో వార్డు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం.. వేములవాడ అభివృద్ధిని కొనసాగిద్దాం

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సుడిగాలి పర్యటన చేశారు. వార్డు అభ్యర్థి అన్నారం శ్రీనివాస్‌కు మద్దతుగా ఆయన గడపగడపకూ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి అన్నారం శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 10వ వార్డులో గెలుపు బాటలో అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్

### అందరి మద్దతును పొందుతున్న అంతటి పుష్పలత

(సుల్తానాబాద్)కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న బలపరిచిన 10 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. పదవ వార్డు ప్రజల మద్దతును పొందుతూ గెలుపు బాటలో పయనిస్తున్నారు. ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే గాంధీ నగర్ లో నూతన డ్రైనేజీలు, హైమాస్ లైట్ ల ఏర్పాట్లు, చేనేత సంఘం కాంపౌండ్ వాల్, చేనేత సంఘం లైన్ లో రోడ్లు, పనులు నడుస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో రానున్న రోజుల్లో పదవ వార్డును అన్ని రకాలుగా సుందరంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఎంత పెద్ద పని ఐనా క్షణాల్లో పరిష్కరించే అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ కు ఓట్లు వేసి గెలిపించుకొని 10 వ వార్డును అభివృద్ధి చేసుకుంటామని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. గత కొన్ని ఏళ్లుగా పదవ వార్డు గాంధీనగర్ అభివృద్ధి జరగలేదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న చొరవతో అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ గాంధీనగర్ లోనీ అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా అమ్మకాలు జరిగే విధంగా చేశారని పదో వార్డు ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలందరూ వార్డు అభివృద్ధిని కోరుకుంటున్నారని అంతటి పుష్పలత అన్నారు.

# 13వ వార్డులో విజయ కుమార్ ముందంజ

### బిఆర్ఎస్ వెంటే వార్డు ప్రజలు

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంథని విజయకుమార్ ఇంటి ఇంటి ప్రచారం లో ముందున్నారు. ఆయన కు అన్ని సామాజిక వర్గాల వారు ఉండగా ఉండి స్వచ్ఛందంగా ప్రచారం చేయడం తో గెలుపు బాటలో ముందున్నారు. 13వ వార్డులో విజయ్ కుమార్ కుటుంబానికి మంచి పేరు ఉండటంతో పాటు వార్డు లో ఎవరి కి ఎలాంటి కష్టమచ్చిన నేను ఉన్న అని తన వంతుగా వారికి సేవ చేస్తాడని అయనకు వార్డు లో పేరుంది. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన విజయ కుమార్ కు ఈ వార్డులో అధిక సంఖ్యలో వారి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటం ఆయనకు ఎంతో కలసి వచ్చింది. మంథని విజయకుమార్ కు వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. విజయకుమార్ తమ గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములను పేద ప్రజలకు దానం చేయడం తో వారి కుటుంబానికి ఉన్న ఉదారత గుణాన్ని ప్రజలు గుర్తించారు. కాగా 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ తో పాటు బి ఆర్ ఎస్ శ్రేణులు విజయకుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అందరికన్నా ముందున్న విజయ్ కుమార్ గెలుపు కోసం వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఆయన వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని వార్డు ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

## విద్యార్థులకు మాక్ పరీక్షలునిర్వహించాలికలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):

ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం "ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ"లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారంకరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.



## సమ్మెకు పిలుపు

కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు ముల్కల దేవేందర్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలన్నారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాటాల ద్వారా సంపాదించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. కార్మికుల హక్కులను హరించి, యాజమాన్యుల లాభాలు పెంచేందుకే ఈ చట్టాలు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 18 యూనివర్సిటీల టైం స్కేల్ డైలీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు , నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లూరి బాబు,శ్రీనివాస్, లచ్చయ్య,పద్మ, లచ్చవ్వ, రాజేశ్వరి, ప్రసాద్, రవి, పాల్గొన్నారు.



## కేంద్ర సహాయ మంత్రిపై ఫిర్యాదు

కరీంనగర్ క్రైం,(ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ,ఎంఐఎం పార్టీ నాయకులకు మధ్య 100 కోట్ల రూపాయల ఒప్పందము కుదిరిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వాక్యలపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వంద కోట్ల ఒప్పందము విషయములో విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు. ఆధారాలు చూపించకుండా నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకునేది లేక మతాల మధ్య చిచ్చు పెట్టడం బండి సంజయ్ కి కొత్త కాదని విమర్శించారు. 100 కోట్ల ఒప్పందము విషయంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులైన కాంగ్రెస్ లేదా ఎంఐఎం లేదా బీజేపి నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. నిరాధారమైన ఆరోపణలుగా విచారణలో తేలితే, ఆరోపణలు చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్,నాయకులు పాల్గొన్నారు..



# ప్రచార కార్యక్రమాలపై నిషేధంకలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, (ప్రభాతవార్త):

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరిధిలో ఫిబ్రవరి 09 సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందనిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలులో ఉంటుందని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాంకిడే ..

తిమ్మాపూర్, (ప్రభాత వార్త :

సోమవారం నుస్తులాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. సందర్శనలో భాగంగా పిల్లలు యొక్క పూర్వ ప్రాథమిక విద్య అభ్యాసం యొక్క స్థాయిని పరిశీలించారు, తల్లులను అడిగి తెలుసుకున్నారు. పూర్వ ప్రాథమిక విద్యకి చాలా అవసరమైనటువంటి అంకెలను వర్ణమాలను ఆల్ఫాబెట్స్ నేర్చుకోవడంలో పిల్లలు ఏ స్థాయిలో ఉన్నారు అనేది పరిశీలించారు. తీవ్రలోప పోషణ ఉన్న పిల్లల యొక్క బరువులు వివరాలు రిజిస్టర్ లో ఆన్లైన్లో చెక్ చేశారు. కేంద్రంలో సందర్శించగా రూరల్ సిడిపిఓ, సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడి టీచర్ రజిత పిల్లలు తల్లులు కేంద్రంలో ఉన్నారు.



## గాగిరెడ్డిపల్లిలో నీటి ఎద్దడి తీర్చుటకు ప్రణాళిక

### సర్పంచ్ సన్నీళ్ల కవితవెంకటేష్

చిగురుమామిడి, (ప్రభాత వార్త):

గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ సన్నిళ్ల కవిత వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా వ్యవస్థపై సోమవారం రోజున సమగ్ర సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి విజయ్ కుమార్, ఎంపీవో ఎండీ ఖాజామొయినుద్దీన్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్ఞానేశ్వరి, ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సంపత్ , వార్డు సభ్యులు



గట్టు మంజుల,కూన సురేష్, శ్రీనివాస్, బొమ్మగాని వెంకటేష్, మంద శ్రీనివాస్, సతీష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో ఉన్న బోరు బావులు, వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు, గేట్ వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి, ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. పనిచేయని మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను సరిచేయాలని, గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి స్థాయిలో లేనందున కొన్ని ఇండ్లకు నీటి సరఫరా కావడం లేదు కావున ఇలా నీటి సరఫరా జరగని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సన్నిళ్ల కవిత మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు కలిసి పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని వారు తెలిపారు.

## బ్యాంకు లోన్స్, సైబర్ భద్రతపై అవగాహన

### చెంజర్ల బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి

మానకొండూర్ , (ప్రభాతవార్త,

మండలం చెంజర్ల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు , విడ్స్ స్వచ్ఛంద సంస్థ వారు ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా కేవైసీ పై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెంజర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులు తమ ఖాతాను సురక్షి తంగా ఉంచుకోవడానికి అంతరాయం లేని బ్యాంకింగ్ సేవలను పొందడానికి ఎప్పటికప్పుడు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ అప్డేట్ కోసం మొబైల్స్ కి వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయొద్దన్నారు. నేరుగా బ్యాంకు లేదా బ్యాంక్ అధీకృత ఛానెల్స్ ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంకు లోన్స్ , సైబర్ భద్రతపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైన సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లెన కనకమ్మ కొమురయ్య, విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ మెహితాబ్ ఉప సర్పంచ్ గణేష్ ప్రజలు



## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### బంజేరుపల్లి సర్పంచ్ తోట లత

మానకొండూర్ , ప్రభాతవార్త,



ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బంజేరుపల్లి గ్రామ సర్పంచ్ తోట లత శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని గ్రామంలో జిల్లా పశుగణభివృద్ధి సంస్థ కరీంనగర్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్య శిబిరానికి గ్రామ సర్పంచ్ తోట లతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ పొనగంటి కోమలత శ్రీనివాస్ , పశువైద్యులు డాక్టర్ అరవింద రెడ్డి, డాక్టర్ సుష్మిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. పశువులకు దీర్ఘకాలిక సమస్యలకు చికిత్స చేయించుకోవా లన్నారు . పశువుల ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. గ్రామంలోని 63 గర్భకోశ సమస్యలు గల పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కిరణ్, గోపాలమిత్రలు కుమార్, అరుణ్ సాగర్, రైతులు వినయ్, సతీష్, సంతోష్, సాయి,శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## మోయతుమ్మెద వాగు పూడిక తీత పనులు ఆపాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం రామంచ గ్రామస్థులు తమ గ్రామ పంచాయతీ



పరిధిలోని మోయ తుమ్మెద వాగులో ఇరిగేషన్ శాఖ వారు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అంటూ వాగులో 300 మీటర్ల పొడవు, 9 గజాల వెడల్పుతో గజంనర లోతు పూడిక తీయుటకు రోడ్డు పనులు మెదలు పెట్టారు. ఇట్టి విషయం తెలుసుకున్న రామంచ గ్రామస్థులు, రైతులు అట్టి పూడిక తీత పనులు అడ్డుకున్నారు. మోయ తుమ్మెద వాగును అనుకొని దాదాపు 400 ఎకరాల పంట పొలాలు సాగులో ఉన్నాయి. పూడిక తీత వలన వ్యవసాయ పంట పొలాలు పూర్తిగా వాగులో ఉన్న బోర్ల ద్వారా వచ్చే సాగు నీటి మీదనే ఆధారపడి ఉన్నాయి కనుక పూడిక తీత వలన భూగర్భ జలాలు అడుగంటడమే కాకుండా పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉండి రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నది. కావున అధికారులు వెంటనే పూడిక తీత పనులు నిలిపి వేసి రామంచ గ్రామ ప్రజలకు, రైతులకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అసలు ప్రభుత్వ ఉత్తర్వులు తమ గ్రామానికి తెలియ పరచకుండానే పూడిక తీత ఎలా మొదలు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాగు తమకు జీవనాధారం అని ఆవేదన చెందుతున్నారు. తమకు న్యాయం చేయవల్సిన అధికారులు తమకు తెలియకుండా వాగులో పనులు ఎలా మొదలు పెడతారంటూ ప్రశ్నిస్తున్నారు.

## సిఎం కప్ విజేతలకు టీ షర్ట్ ల పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:

సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సిఎం కప్ లో భాగంగా మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు హన్మకొండ లోని జెఎన్ఎస్ గ్రౌండ్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 100 మంది క్రీడాకారులకు దాతల సహకారంతో టీ షర్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులను సన్మానించి, వారి విజయానికి కారకులైన కోచ్‌లు, తల్లిదండ్రులను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లా



డుతూ క్రీడాకారులు తమ విజయాన్ని కొనసాగించాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తమ విజయానికి కారకులైన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

## అధికార పార్టీ అభ్యర్థులను కార్పొరేటర్ గా గెలిపించండి

### ప్రజలకు సేవ చేయడమే బండి మమత ఏకైక లక్ష్యం

### మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్ ,ప్రభాతవార్త,

కార్పొరేటర్ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తే 7వ డివిజన్ సదాశివపల్లి, హౌసింగ్ బోర్డ్ ను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేస్తామని మానకొండూరు ఎమ్మెల్యే , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణ ఏడవ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత మల్లేష్ గౌడ్ కు మద్దతుగా సదాశివ పల్లి లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణఅనురాధ దంపతులు జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల



అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ప్రజలకు సేవ చేయడమే ఏకైక లక్ష్యం తో పోటీ చేస్తున్న బండి మమత మల్లేష్ గౌడ్ ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నగర డివిజన్ల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. బిజెపి, బి ఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రతిపక్షాల అసత్యపు ఆరోపణలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్య గౌడ్, బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి,ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్, మోరపల్లి రమణారెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,మాడ తిరుప తిరెడ్డి,గొల్లెన కొమురయ్య, హరీష్, బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, బుర్ర తిరుపతి గౌడ్, సాయిరి దేవయ్య, కానిగంటి రమేష్, తమ్మిశెట్టి రాజేష్, దూలం దేవేంద్ర, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి తిరుపతి, సాదవేణి సత్తయ్య, సింగిరెడ్డి అనంతరెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి,ఏనుగు ఎల్లారెడ్డి, ఏనుగు కోటి, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, బండి చంద్రయ్య, ఎండీ బాబు, నాగెల్లి నర్సయ్య, లచ్చయ్య, కందుకూరి వెంకటస్వామి, కిషన్, భాస్కర్, నాగిశెట్టి రాజయ్య, బక్కారెడ్డి, భాగ్యలక్ష్మి, కోంద్ర సురేష్, కనకం అశోక్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్అమెరికా ఒప్పందాన్ని విరమించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సంపత్

మానకొండూరు , ప్రభాతవార్త

,దేశ ప్రజల పైన ఆర్థిక భారాలు మోపి వ్యవసాయ రంగాన్ని మొత్తం నట్టేట ముంచే భారత్ అమెరికా వాణిజ ఒప్పందాన్ని వెంటనే విరమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సంక సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. సోమవారం సదాశివ పల్లి జండా చౌరస్తాలో ఒప్పంద పత్రాలని దగ్ధం చేశారు. సుంకరి సంపత్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో చీకటి ఒప్పందం చేసుకొని భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాడు. ఈ ఒప్పందం కనుక అమలయ్యేదుంటే మనదేశంలో వ్యవసాయ రంగం దానిని ఆధారపడే పరిశ్రమలు రైతాంగం



తీవ్రంగా నష్టపోతుందన్నారు. అమెరికాతో జరిగిన ఒప్పందంతో 50 శాతం నుంచి 18 శాతానికి టారిఫ్ తగ్గించామని గొప్పలు చెప్పున్నా నరేంద్ర మోడీ 2025 వరకు అమెరికా మన ఇండియా వస్తువుల పైన కేవలం2.7 !!నుండి 3!! వరకు మాత్రమే ట్యాక్స్ విధించేది. రెండోసారి గెలిచిన తర్వాత మనం రష్యాతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గట్టు సతీష్, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ భద్రయ్య, రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ కోశాధికారి అధికారి రమేష్, సహాయ కార్యదర్శి వెంకటేష్ కమిటీ సభ్యులు శ్యామ్, మండల నాయకులు ఇజ్జగిర్ రాజు ,సంపత్, తిరుపతి, రవి పాల్గొన్నారు....

## మేరా యువ భారత్ దక్షిణ కన్నడ -

### కర్ణాటక క్యాంప్ కి ఎంపికైన యువకుడు

వీణవంక, ప్రభాత వార్త:

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ కర్ణాటక రాష్ట్రం మంగుళూరు లో ఈనెల 12 నుండి 16 వరకు వారం రోజులు పాటు జరిగే ఐఎస్వైఈపి క్యాంప్ కి తెలంగాణ రాష్ట్రం



పలువురు ఎంపిక కాగా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామనికి చెందిన దూలం సురేష్ ఎంపికైనట్లు, అలాగే ఈ క్యాంప్ కి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ ఎంపిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ ను యువజన సంఘం అధ్యక్షుడు కర్రే నాని, దూలం నరేష్ తో పాటు యూత్ సభ్యులు, పలువురు అధికారులు, నాయకులు అభినందించారు.

## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

### -- మరోసారి మోసపోకండి

### -- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం గత రెండు సంవత్సరాల క్రితమే మోసపోయి అభివృద్ధికి దూరం అయిందని, ఇప్పటికైనా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల ప్రజలు సంక్షేమ పథకాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి సహకరించాలంటూ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కరీంగనర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హజరైనా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బిఆర్ఎస్, బిజెపి పార్టీల పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రాంతంతో తనకు అపారమైన అనుభవం ఉందని, తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఈ ప్రాంత ప్రజలతో సత్సంధాలు ఉన్నాయని, గతంలో అనేక సమస్యల మీద ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించామని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 10 ఏండ్ల పాటు అరాచక దోపిడి పరిపాలన కొనసాగిందని బిఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. హుజురాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ లో ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధిని మరచిపోయి టివిలకు, సెల్‌ఫోన్‌లకు, సామాజిక మాధ్యమాలకు, ప్రజలకు దర్శనం ఇస్తున్నాడని, అలాంటి నేతల వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతి ఏటా వరద ముంపుకు గురవుతున్న ప్రాంతాలను గుర్తించామని, తక్షణమే వరద కాలువ నిర్మాణం చేపట్టే బాధ్యత తాను తీసుకుంటున్నానని, అలాగే పట్టణంలోని అభివృద్ధి పనుల కోసం హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ నిధుల కోసం రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రణవ్ బాబు నాయకత్వంలో ఈ ప్రాంతానికి అత్యధిక నిధులు తీసుకువస్తామని మంత్రి శ్రీధర్ బాబు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే ఎవరిని ఉపక్షేంచబోమని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. వ్యాపారస్థులకు, నేతన్నలకు అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. హుజురాబాద్ ప్రాంతం మహానీయులను కన్న గొప్ప గడ్డ అని, ఈ ప్రాంతం మరో ప్రాంతం మరో రాయలసీమగా మార్చడానికి కుట్రలు జరుగుతున్నాయని, అలాంటి వారికి మరో అవకాశం ఇవ్వవద్దని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో నేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుందని మహిళ మణులు ఆర్టీసి ఉచిత ప్రయాణం చేసిన ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు వేయాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో అంతా దోపిడే జరిగిందని శ్రీధర్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి రెండు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరికాల వీరేశ లింగం, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, సుంకరి రవి, పూదరి రేణుక శివ కుమార్, మైనార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా55 వ పి ఆర్ టి యు టిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పి ఆర్ టి యు టి ఎస్ కార్యాలయంలో ఘనంగా 55వ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన



కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యావ్యవస్థ బలోపేతం కోసం పి ఆర్ టి యు కృషిచేసిందని అదేవిధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు సాధించిన ఘనత పి ఆర్ టి యు ది వారన్నారు ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీసు రూల్స్ గాని 010 జీతాలు గాని అప్రెంటిషిప్ రద్దు గాని అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్స్ మెటర్నిటీ లీవ్స్ మరియు చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు సంఘానికి విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు చింతపండు నర్సింగం మానేరు శంకరయ్య జనార్దన్ ల ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర జిల్లా మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

డిఎస్పి రఘు చందర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాల నీ జగిత్యాల డిఎస్పి రఘు చందర్ పేర్కొన్నారుమున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌ను డిఎస్పి రఘు చందర్ ప్రారంభించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ మంచి నీళ్ల బావి నుంచి ప్రారంభమై, తీన్ కానీ, టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా జిల్లా డిఎస్పి గారు మాట్లాడుతూ.. 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలింగ్‌కు హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మద్యం, నగదు లేదా ఇతర ప్రలోభాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఎవరైనా ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే, ఎన్నికల నియామావళి ప్రకారం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేకించబోమని స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఇన్స్పెక్టర్ లు సుధాకర్, కరుణాకర్, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో జిల్లా బి.సి. సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి సత్తమ్మ, డి పి అర్ వో పి. నరేష్, సి.డి.పి.ఓలు, సూపర్ వైజర్లు, మహిళా సాధికారత సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11 తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

## కేవైసీ నవీకరించుకోవడమే సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు'

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ఈనెల 09 నుండి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తో కలిసి వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరపు ప్రధాన అంశం కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు" అనే విషయంపై కేంద్రీకృతమై ఉందని అన్నారు . ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎం.పి.డి.వో చిరంజీవి, ఏఈ లక్ష్మి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎంసిహెచ్‌లో అండాశయ కణితి తొలగింపు

4 గంటలు కష్టపడి ఆపరేషన్ చేసిన డాక్టర్లు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**సుమారు నాలుగు గంటలపాటు కష్టపడి అరుదైనా ఆపరేషన్ చేసి మహిళా కడుపులోని పెద్ద కణితిని తొలగించి ఆమెను ప్రాణాపాయం నుండి రక్షించారు. జగిత్యాల ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిలోనీ ఓబీజీ వైద్యులు అరుణ, మాధవిలు 36 వారాల గర్భిణీ పరిమాణనికి అనుగుణంగా ఉన్న ఎడమ అండాశంలో కణితితో ఉన్న 36 ఏళ్ల మహిళా కడుపులో ఉన్న పెద్ద కణితిని అన్వేషత్మాక లాపరోటమి ఆపరేషన్‌చేసి తీసివేశారు. మునుపటి 3 లోయర్ సెగ్మెంట్ సిజెరియన్ విభాగాల చరిత్ర కలిగిన గ్రావిడ 3 ఫారా రోగి ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వ డాక్టర్లు అరుణ, మాధవి లు ఎంతో కష్టపడి ఆమెకు ప్రాణాంత్నకగా ఉన్న కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించి రోగినీ బ్రతికించిన సంఘటన పట్ల కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను అభినందించారు. కడుపులోంచి తొలగించిన కణితి నిర్ధారణ కోసం హిస్టోపాథాళాజికల్ పరీక్ష కోసం పంపించినట్లు డాక్టర్లు అరుణ, మాధవిలు తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలి

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11 బుధవారం రోజున జరుగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ విస్తృతంగా సమీక్షి ంచారు. ఓటరు స్లిప్ల పంపిణీ, బ్యాలెట్ బాక్స్ నిల్వ కోసం స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ ల ధ్రువీకరణ మరియు అందుకు సంమబందించిన కార్యకలాపాలు, మార్క్ చేయబడిన కాపీ రోల్ తయారీ గురించి, ఎన్నికల సామగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తగిన విధంగా సమయానికి అనుగుణంగా ఆహార ఏర్పాట్లు చేయాలని సూచించారు. సోమవారం అన్ని పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ సిబ్బంది సందర్శించి పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ మరియు ఇతర వసతులను ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

## జీడీకే-I గనిలో కార్మికుల భారీ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 పరిధిలోని జీడీకే-1 గనిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గనిలో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలి వేధింపులు భరించలేకపోతున్నామని ఆరోపిస్తూ వందలాది మంది కార్మికులు సోమవారం భారీ ధర్నాకు దిగారు. ఆమెను వెంటనే గని నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. జీడీకే-1 గనిలో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జనగామ స్వప్న అనే మహిళా కార్మికురాలు తరచూ కార్మికులను దూషిస్తూ, కారణం లేకుండా వీడియోలు తీస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని కార్మికులు ఆరోపించారు. తనకు అధికార కాంగ్రెస్ పార్టీలో అండదండలు ఉన్నాయని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తనకు సమీపమని చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటరు స్లిప్పులు ఇంటర్ నెట్‌లోనూ అందుబాటులో

గోదావరిఖని, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటరు స్లిప్పులను అంతర్జాలం ద్వారా కూడా పొందే సౌకర్యం ఉన్నట్లు అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. పోలింగ్ కేంద్రం చిరునామా, ఓటరు క్రమ సంఖ్య తెలుసుకునేందుకు ఉపయోగపడే ఈ ఓటరు స్లిప్పులను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆధ్వర్యంలో ఇప్పటికే ఇంటింటికి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఓటు ఉండి ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అంతర్జాల స్థావరాన్ని సందర్శించి, జిల్లా, మున్సిపాలిటీ, వార్డు, ఓటరు గుర్తింపు సంఖ్య వివరాలు నమోదు చేస్తే ఓటరు స్లిప్పు పొందవచ్చని వివరించారు. అలాగే ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిన మొబైల్ అనువర్తనం ద్వారా కూడా ఓటరు స్లిప్పు పొందే వెసులుబాటు ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ములుగు జిల్లాలో ఈనెల 11న సెలవు

ములుగు ప్రభాతవార్త:

ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11న జరిగే పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్. దివాకర సోమవారం రోజు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించారు. ఎన్నికల కోసం వినియోగించే ప్రభుత్వ, విద్యా సంస్థల భవనాలకు 10, 11, 13 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ

**72 మంది సూపర్‌వైజర్లు, 144 మంది అసిస్టెంట్ల నియామకం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరి 13న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ శిక్షణలో కౌంటింగ్ సూపర్‌వైజర్లుగా 72 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లుగా 144 మందిని నియమించినట్లు అధికారులు తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధానాలు, నిబంధనలు, జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఓ ఆంజనేయులు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, శిక్షకులు కేడం శ్రీనివాస్, జక్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 సమ్మె బుక్లెట్ విడుదల

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం మల్లన్న గుడి ఆవరణలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సమ్మెబుక్లెట్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఉరితాళ్ళుగా మారే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను తీసుకు వచ్చిందని కార్మిక వర్గం సమ్మెతో దీన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని గ్రామపంచాయతీ, అంగన్వాడి, ఆశా, హమాలీ తదితర రంగాల కార్మికుల హక్కుల రక్షణకై జరుగుతున్న సమ్మెలో మండలంలోని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నగేష్, సంపత్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు బి. ఉమారాణి, ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ నాయకుడు సంపత్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో ఘనంగా మహాలింగార్చన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





అంగరంగ వైభవంగా మహాలింగార్చన.... వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ని పురాతన శివాలయంలో ఈరోజు లింగార్చన నిర్వహించారు గ్రామాల్లోని దాదాపు 40 నుంచి 50 మంది శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహా లింగార్చన వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఆ మహాశివునికి పంచామృతాలతో అభిషేకం చేయడంతో భక్తులు ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ అంటూ ప్రాంగణం మారు మోగింది మహా శివుని ఆశీస్సులు ఉండాలని అన్ని వర్గాల వారు ఈ లింగార్చనలో పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు శివ స్వాములు దాదాపు 500 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు

## సింగరేణి మనుగడకు భాజపానే భరోసా

అప్పుల ఊబిలో సింగరేణి..
రక్షించాల్సిన సమయం ఇదే
బీఆర్ఎస్, కాంగ్రెస్ వల్లే తెలంగాణకు అన్యాయం
రామగుండం అభివృద్ధికి గత ప్రభుత్వాలు విఫలం
రూ.20 వేల కోట్లతో ఎన్టీపీసీ విస్తరణకు హామీ
కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు
కాంగ్రెస్ హామీలన్నీ గాలిలో కలిసినట్టే
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి...

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ సంస్థ తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయి భవిష్యత్తు అస్తవ్యస్తంగా మారుతోందని, ఈ పరిస్థితిలో సంస్థను కాపాడగల శక్తి భాజపాకే ఉందని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గోదావరిఖని గాంధీ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. రామగుండం ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. "రామగుండం ప్రాంతానికి ఎరువుల కర్మాగారం, పవర్ ప్రాజెక్టులు తీసుకొచ్చింది భాజపానే. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు పెడుతుంటే, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు మాత్రం వాటిని దోచుకునే పనిలో నిమగ్నమయ్యారు" అని అన్నారు. భాజపాకు అవకాశం ఇస్తే రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. "రూ.20 వేల కోట్ల వ్యయంతో ఎన్టీపీసీని విస్తరిస్తాం. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెంచుతాం. సింగరేణిని రక్షించుకోకపోతే అది మూతపడే ప్రమాదం ఉంది. ఆ బాధ్యత భాజపానే తీసుకుంటుంది" అని చెప్పారు. బీఆర్ఎస్ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ "తెలంగాణలో కారు పంక్చర్ అయింది. ఆ పార్టీలో ఉన్న నాయకులు ఒక్కొక్కరు ఒక్కో దారి చూసుకుంటున్నారు. బీఆర్ఎస్‌లో జరిగిన అవినీతిపై ఆ పార్టీ నాయకులే, కేసీఆర్ కుమార్తె కవిత కూడా బహిరంగంగా చెబుతున్నారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఒక్కరికైనా ఇచ్చారా? కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలుకాలేదు" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం పెరుగుతోందని, అదే కాంగ్రెస్ రాజకీయాల మూలమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకుంటే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమయ్యేది కాదని అన్నారు. "మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయంటే అది కేంద్ర నిధుల వల్లే. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే జరుగుతున్నాయి" అని తెలిపారు. సింగరేణి భవిష్యత్తుపై మరోసారి దృష్టి సారిస్తూ "కోల్‌బెల్ట్ ప్రాంతంలో కాషాయ జెండా ఎగిరితేనే సింగరేణికి మనుగడ ఉంటుంది. సింగరేణిని రక్షించేది భాజపా మాత్రమే" అని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్‌కు ఇచ్చిన విధంగానే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, అప్పుడే రామగుండం ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సభలో భాజపా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధులకు హాజరు కండి...లక్ష్య సాధనకు సహకరించండి : జిఎంలు

రామగిరి ప్రభాతవార్త:




కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో మన సింగరేణి సంస్థకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశంకలదు. అటువంటప్పుడు మన ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు, ఉద్యోగులు గమనించగలరు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓ.బి తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నాము. ఈ సమయంలో, లక్ష యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించి, రవాణా చేస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనం ఒక్కరోజు సమ్మె చేస్తేకంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ సుమారు రూ: 77 కోట్లు, కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ: 12 కోట్లు, ఒక్క రోజు ఉత్పత్తి నష్టం 2.20 లక్షల టన్నులుగత ఆర్థిక సంవత్సరం 202425లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పి.ఎల్.ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరిగినది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మనం సుమారు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతీ రోజు శ్రమించాల్సి ఉంది. ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు విజ్ఞప్తి చేశారు.

## బేగంపేటలో ముగిసిన హజ్రత్ బాబా ఉర్సు ఉత్సవాలు

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం బేగంపేటలోని హజ్రత్ బాబా దర్గా వద్ద నిర్వహించిన వార్షిక ఉర్సు ఉత్సవాలు భక్తుల నడుమ సోమవారం ఘనంగా ముగిసినట్లు దర్గా చైర్మన్ కట్ట శ్రీనివాస్ తెలిపారు. ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఫాతేహా కార్యక్రమాలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా ఖవ్వాలి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు లంగర్ ఏర్పాటు చేయగా, సేవా కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి. ఉర్సు ఉత్సవాల ముగింపు సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొని శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

## కోతుల నుండి రక్షిచడానికి వినూత్న ప్రయత్నం చేపట్టిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామమగిరి మండలం చందనాపూర్ గ్రామంలో కోతుల నుండి ప్రజలను రక్షించడానికి సోమవారం గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ గ్రామ యువకుడితో ఎలుగుబంటి వేషం వేసి వినూత్న ప్రయత్నం చేశారు. కోతుల బెడద నుండి రక్షించడం కోసం గ్రామ ప్రజల సహకారంతో ఎలుగుబంటి వేషం వేసి కోతలను తరిమి వేయడం జరిగిందని, త్వరలోనే గ్రామంలోని కోతుల నుండి రక్షించడానికి శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మేను విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జేసి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రామగుండం ఆర్జి 3 ఓసిపి టుపిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ అధ్యక్షతన జేఏసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన గా నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని ఈనెల 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్త ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ.వైవి రావు, ఆర్జి 3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు. నాగెల్లి సాంబయ్య, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ, డి.కొమురయ్య, ఎం ఆర్ సి రెడ్డి, ఉయ్యాల కుమారస్వామి, దేవ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్రం సమ్మయ్య, బిక్ష నాయక్, గిరవేణి కొమరన్న, సందెల కుమార్, ఓడేటి చంద్రశేఖర్, బుచ్చన్న, పాశం శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, ఎం. సురేష్, పోషం, మరియు అన్ని విభాగాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

